RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా నిజన్ 18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:15 SUNDAY ,MAY 17,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :15 ఆదివారం, మే 17, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. - మిగతా2లో

## పెట్రో ధరల పెంపు ప్రజల నెత్తిన పిడుగు

### ఈ నిర్ణయంతో అనేక రంగాల పై వ్యతిరేక ప్రభావం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపు పై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని - మిగతా2లో

## తైవాన్ పై మాట మార్చిన ట్రంప్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తైవాన్ అంశం పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది తమకు కష్టమైన సమస్యేనని వెల్లడించారు. భౌగోళికంగా ఆ ప్రాంతం తమకు చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తైవాన్ అంశం క్లిష్టమైన సమస్యే. ఈ ద్వీపం.. చైనాకు కేవలం 95 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అమెరికాకు మాత్రం 15 వేల కి.మీ.కు పైగా దూరంలో ఉంది. సుదూర ప్రాంతం కారణంగా మేం వేగంగా స్పందించడం కష్టమే. చైనా చాలా - మిగతా2లో

## నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి

సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. - మిగతా2లో

## రైతు సమస్యల పై అదే నిర్లక్ష్యం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ధాన్యం కొనుగోళ్లు, తరలింపులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు. సిఎం రేవంత్ సమీక్షించినా పరిస్థితిలో మార్పు లేదన్నారు. మక్కలు, వరి ధన్యం కొనుగోలు చేసి, సకాలంలో తరలించకపోవడంతో రైతులు నానా అగచాట్లు పడుతున్నారని అన్నారు. - మిగతా2లో

## ఉగ్రవాదులను ఉసికొల్పితే అంతే సంగతులు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ భారత్ పై దాడులు కొనసాగిస్తే ప్రపంచపటంలో పాకిస్థాన్ అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరించారు. భౌగోళికంగా ఉండాలా లేక చరిత్రలో కలిసిపోవాలా అనేది పాకిస్థాన్ తేల్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. భారత్‌పై దాడులు చేసే ఉగ్రవాద సంస్థలకు మద్దతు - మిగతా2లో


## 22న నాటి మ్యాచ్ కోసం నకిలీ యాప్‌లు




తెలంగాణ పత్రిక ప్రతినిధి

మే 22న ఉప్పల్ వేదికగా జరగనున్న ఎస్ఆర్‌హెచ్, ఆర్సీబీ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్‌ను సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మలచుకుంటున్నట్లు సీపీ సజ్జనార్ హెచ్చరించారు. 'సోషల్ మీడియా వేదికగా ఐపీఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ప్రకటనలు దర్శనమిస్తున్నాయి. అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన 'డిస్ట్రిక్ట్' యాప్‌ను - మిగతా2లో

## బండి భగీరథ్ పై లుకౌట్ నోటీసులు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

బండి భగీరథ్ పై పేట్ బషీరాబాద్ పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని బండి సంజయ్ నివాసంలో తనిఖీలు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు.. ఢిల్లీ, కరీంనగర్, హైదరాబాద్‌లో పోలీస్ బృందాలుగా గాలింపు కొనసాగిస్తున్నారు. అతని కోసం 5 బృందాలు గాలిస్తున్నాయని తెలిపిన - మిగతా2లో

## నీట్ పేపర్ లీక్ వ్యవహారం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రం పై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం నాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. - మిగతా2లో

# నెదర్లాండ్స్ పర్యనటలో ప్రధాని మోడీ

-మొదటిపేజీ తరువాయి

సెమికండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘన స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యా యనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

# ఉగ్రవాదులను ఉసికొల్పితే అంతే సంగతులు

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వడం ఆపాలని ఆయన పాక్‌ను హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో భారత్ ఎలాంటి రాజీకీ వెళ్లదని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకునేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని, అందరిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పునరుద్ఘాటించారు. అలాగే గతేడాది పహల్గాం దాడికి ప్రతిస్పందనగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ద్వివేది మాట్లాడారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాల ఉనికిని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రపంచానికి తెలియజేశాం. ఉగ్ర స్థావరాలకు సంబంధించిన ఆధారాలు అందజేశాం. పాకిస్థాన్ ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలి. ఆపరేషన్ సిందూర్ రెండో వెర్షన్ మరింత తీవ్ర స్థాయిలో ఉంటుంది. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ పౌరుల రక్షణ, శ్రేయస్సు విషయంలో రాజీ పడదు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తుంది' అని ద్వివేది తేల్చి చెప్పారు. ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదులను పోషించి, వాళ్లను ఇండియా మీదకు ఉసి గొల్పుతే, అప్పుడు ఆ దేశం ఈ భూమ్మీద ఉండాలా లేదా అన్న అంశాన్ని వాళ్లే నిర్ణయించుకోవాల్సి ఉంటుందన్నారు. చరిత్రలో ఆ దేశానికి స్థానం ఉండాలంటే ఉగ్రవాదులను పెంచి పోషించరాదన్నారు. మానేక్‌షా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకవేళ ఆపరేషన్ సింధూర్ చేపట్టడానికి దారి తీసిన పరిస్థితులు మళ్లీ వస్తే ఏం చేస్తారని ఆయన్ను ప్రశ్నించారు. జనరల్ ద్వివేది తన వ్యాఖ్యల్లో పాకిస్తాన్‌కు నేరుగా వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఇండియా నిలుస్తుందన్నారు. గత ఏడాది మే 7వ తేదీన పాక్‌పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. ఆ తర్వాత పాక్ దాడులు చేసినా.. ఇండియా వాటిని తిప్పికొట్టింది. సుమారు 88 గంటల పాటు రెండు దేశాలు యుద్ధం కొనసాగించాయి. మే 10వ తేదీ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగింది.

# బండి భగీరథ్ పై లుకౌట్ నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

బండి భగీరథ్ పై పేట్ బషీరాబాద్ పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని బండి సంజయ్ నివాసంలో తనిఖీలు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు.. ఢిల్లీ, కరీంనగర్, హైదరాబాద్‌లో పోలీస్ బృందాలుగా గాలింపు కొనసాగిస్తున్నారు. అతని కోసం 5 బృందాలు గాలిస్తున్నాయని తెలిపిన పోలీసులు వెల్లడించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పోక్సో కేసులో భగీరథ్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బాలిక స్టేట్‌మెంట్ ఇప్పటికే పోలీసులు రికార్డు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు మేజిస్ట్రేట్ ఎదుట బాధితురాలి స్టేట్‌మెంట్‌ను మరోసారి రికార్డు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం భగీరథ్ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మే 8న పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. బాలిక ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసులో లైంగిక వేధింపుల ఆరోపణలు ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ కేసులో విచారణ నిమిత్తం రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే పోలీసుల విచారణకు భగీరథ్ గైర్హాజరయ్యారు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని, పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. భగీరథ్ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# నీట్ పేపర్ లీక్ వ్యవహారం

-మొదటిపేజీ తరువాయి

సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధాన మంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ- కమ్-ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగు చూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లు కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్ట్రిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, యూనివర్శిటీ అధికారుల కుమ్మక్కు కావడం వల్లే విద్యావ్యవస్థకు తీవ్రనష్టం జరిగిందని ఆరోపించారు. ప్రతిభ ఆధారంగా కాకుండా సైద్ధాంతిక అనుబంధాల ఆధారంగానే వైస్ ఛాన్స్‌లర్ల నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. వైస్ ఛాన్స్‌లర్ కావడానికి ఎలాంటి స్జబెక్ట్ నాలెడ్జ్ అవసరం లేదని, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారైతే చాలని, ఈ విషయం యావద్దేశానికి తెలుసునని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ లేకుంటే ఎప్పటికీ వైస్ ఛాన్స్‌లర్లు కాలేరని అన్నారు. దేశంలో 80 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని, రెండు కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని లెక్కలు చెప్పారు. పేపర్ లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని మరోసారి డిమాండ్ చేశారు.

## పెట్రో ధరల పెంపు..ప్రజల నెత్తిన పిడుగు

-మొదటిపేజీ తరువాయి

ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్దాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## తైవాన్ పై మాట మార్చిన ట్రంప్

-మొదటిపేజీ తరువాయి

శక్తిమంతమైన, పెద్ద దేశం కూడా. ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్‌లు సంయమనం పాటించాలి అని ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. వారి స్వాతంత్య్ర ఆకాంక్షల కోసం అంతదూరం ప్రయాణించి మేం యుద్ధం చేయాలని అనుకోవడం లేదన్నారు. చైనా పర్యటన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే.. అమెరికా-చైనా మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని ట్రంప్‌నకు జిన్‌పింగ్ స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తైవాన్ జలసంధిలో అంతటా శాంతి, స్థిరత్వాన్ని పరిరక్షించడమే ఇరుదేశాల మధ్య ఉన్న అతిపెద్ద విషయమన్నారు. అమెరికా- చైనాలు భాగస్వామ్య దేశాలుగా ఉండాలే తప్పా... ప్రత్యర్థులుగా కాదని అన్నారు. తైవాన్‌ను తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలని చైనా కోరుకుంటోంది. తైవాన్ స్వాతంత్ర్యాన్ని అమెరికా బహిరంగంగా వ్యతిరేకించాలన్నది చైనా వాదన. 'తైవాన్ విషయంలో చైనా ఏకపక్ష చర్యలకు దిగరాదు' అని ఇంతకాలం అమెరికా స్పష్టం చేస్తూ వచ్చింది. దానికి భిన్నంగా ఇప్పుడు ట్రంప్ మాట్లాడుతున్నారు. తైవాన్‌కు ఆయుధాలు విక్రయించాలా, వద్దా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పడమూ ఆయన వైఖరిలో మార్పును వెల్లడిస్తోంది.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందింది. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

## 22న నాటి మ్యాచ్ కోసం నకిలీ యాప్‌లు

-మొదటిపేజీ తరువాయి

పోలిన రంగులు, లోగోలతో ఉన్న నకిలీ యాప్‌లను సృష్టించి, తక్కువ ధరకే టికెట్లు ఇస్తామంటూ ఊరిస్తున్నారు. ఫేక్ యాప్స్‌తో తస్మాత్ జాగ్రత్త. మ్యాచ్ చూడాలనే ఉత్సాహంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికార లింకులను నమ్మి మోసపోవద్దు. ఇలాంటి ఫేక్ యాప్స్, వెబ్‌సైట్ల పై నిఘా ఉంచాం. ఎవరికైనా ఇలాంటి యాప్స్, వెబ్‌సైట్ల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి' అని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

## రైతు సమస్యల పై అదే నిర్లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ముందు ప్రతి వర్గానికి ఆకర్షణీయమైన హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక రైతులు, వృద్ధులు, మహిళలు, నిరుద్యోగులను ఇలా అందరినీ మోసం చేసిందని మండిపడ్డారు. జొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి, రైతులకు మద్దతు కల్పించాలని డిమాండ్ చేసారు. రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నా మం÷-తరులకు కనిపించడం లేదా అని అన్నారు. రైతులను పట్టించుకోని కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయి లో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతు భరోసా పేరుతో ఏడాదికి రూ.15 వేల సాయం, కౌలు రైతులకు ఆర్థిక భరోసా, వరికి బోనస్, ప్రతి పంటకు మద్దతు ధర, రైతుబీమా కొనసాగింపు, వృద్ధుల కు పింఛన్ల పెంపు, మహిళలకు భరోసా, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు అంటూ అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ నేడు రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదన్నారు. వృద్ధులకు భరోసా అందడం లేదని, యువతకు ఉద్యోగ అవకాశాలు కనిపించడం లేదని, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందన్నారు.

# చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ఘనంగా 3ఏ వాలీబాల్ టోర్నమెంట్

-రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మే16,(తెలంగాణ పత్రిక)

చందానగర్ డివిజన్‌లోని పీజేఆర్ స్టేడియంలో కీర్తిశేషులు కట్ల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 3ఏ వాలీబాల్ టోర్నమెంట్ మే 16, 17 తేదీలలో ఘనంగా నిర్వహించబడుతుంది. తెలంగాణ 3-ఏ-సైడ్ వాలీబాల్ అసోసియేషన్ సహకారంతో ఈ పోటీలను బాలురు, బాలికల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రతిభావంతులైన క్రీడాకారులకు వేదిక కల్పించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బాలురకు అండర్-14, అండర్-21 విభాగాలలో పోటీలు నిర్వహించబడగా, బాలికలకు ఓపెన్ కేటగిరీలో అవకాశం కల్పించారు. ప్రతి జట్టులో నలుగురు ఆటగాళ్లు ఉండగా, ముగ్గురు మాత్రమే మైదానంలో ఆడే విధంగా నిబంధనలు రూపొందించారు. నాకౌట్ పద్ధతిలో బెస్ట్ ఆఫ్ త్రీ సెట్స్‌తో మ్యాచ్‌లు జరగనున్నాయి. విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతి రూ.10,000, రెండవ బహుమతి రూ.5,000గా నిర్ణయించారు. అండర్-14 బాలుర విభాగంలో ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేయనున్నారు. పోటీల్లో పాల్గొనే ఆటగాళ్లు తప్పనిసరిగా తమ అసలు ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ మే 15 సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఉండనుందని తెలిపారు. క్రీడాభిమానులు, యువ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కట్ల చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా కీర్తిశేషులు కట్ల మల్లారెడ్డి గారి సేవలను స్మరించుకుంటూ యువతకు ప్రేరణనిచ్చే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు...




# పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నీ సందర్శించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు







-రైతులు అధైర్య పడవద్దు ప్రతి గింజ కొనుగోలు చేస్తాం.
-వడ్ల కటింగ్ లేకుండా కొనుగోలు చేసే నియోజకవర్గం పెద్దపల్లి.
-మక్కల కొనుగోలు వేగవంతం చేయండి..
-పెద్దపల్లి నియోజకవర్గంలో రైతు రాజ్యం నడుస్తుంది.

పెద్దపల్లి, ప్రతినిధి మే 16 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వరి ధాన్యం మరియు మక్కలు కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావుమాట్లాడుతూ వేసవికాలం ఎండ అధికంగా ఉందని దీంతో పాటు హమాలి కొరత కూడా కొంత ఉందని అన్నారు. ఐకెపి, సింగల్ విండోస్ సొసైటీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని ఈ వేసవిలో నాలుగున్నర మెట్రిక్ టన్నుల వరి పండినట్లు సివిల్ సప్లై అధికారులు లెక్కలు చెబుతున్నారని అధిక ఎండా కారణంగా మిల్లుల్లో దిగుమతికి కొంత సమయం పడుతుందని అన్నారు. మే 25వ తేదీ వరకు మూడున్నర లక్షల టన్నుల వరి ధాన్యం కొనాలని ప్రభుత్వం ,జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు కూడా దృష్టి పెట్టి పనిచేయడం జరుగుతుంది అన్నారు. ఈ నియోజకవర్గంలో మొక్క జొన్నలు కూడా 11 సెంటర్లో రైతులను తీసుకోవడం జరుగుతుందని, మొక్కజొన్న రైతులు కూడా అధైర్య పడవద్దని ఒక గింజ లేకుండా జొన్నలు కొనడం జరుగుతుంది అన్నారు. మొక్క జొన్న రైతులు గన్ని సంచులు కొనుక్కుంటే ప్రభుత్వం గన్ని సంచుల ఒక్కొక్కరికి 21 రూపాయిలు ఆ తదుపరి ఇస్తుందని సెంటర్ ఇంచార్జ్ నిర్వహణ ఖాతాలో వేస్తుందని వారు గన్నీ సంచులు కొనుక్కున్న రైతులకు ఇస్తారు అన్నారు. ప్రభుత్వం మొక్కజొన్నలకు రూపాయలు 2400 మద్దతు ధర ఇస్తుంది అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న రాధాంతాలు రైతులు నమ్మవద్దు అన్నారు. చుట్టుప్రక్కల వరి ధాన్యం కటింగు ఉందని మన నియోజకవర్గంలో లేకపోవడంతో ప్రతిపక్షాలు ఏదోరకంగా ఎన్ని రాజకీయ కుట్రలు చేసిన రైతులు పట్టించుకోకూడదు అన్నారు. 10 సంవత్సరాలు గత ప్రభుత్వంలో రైతులు కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కటింగు తో ఎంత ఇబ్బంది పడ్డారో మీకే తెలుసని, ప్రస్తుతం వరి ధాన్యం కటింగ్ లేకపోవడం వలన ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదు అన్నారు. ప్రస్తుతం 60 శాతం వరకు వరి ధాన్యం అమ్మడం జరిగిందని మరో 40 శాతం 15 రోజులలో పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు. అనుకోకుండా వర్షం వస్తే రైతులు మొక్కలు తడవకుండా జాగ్రత్త పడాలని, మొక్కల కొనుగోలు కూడా త్వరలో పూర్తి చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు పలు గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం బస్తాలతో రోడ్ ఎక్కిన రైతులు

ఓదెల/ తెలంగాణ పత్రిక (మే 16)

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో రోడ్ ఎక్కిన రైతన్న దాన్యం బస్తాలతో ప్రధాన రహదారిపై వేసి రోడ్డుకు అడ్డంగా కూర్చొని ధర్నా చేశారు ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కోతలు కోసి దాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి దాదాపు నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు దాన్యం తరలించడంలో ఎలాంటి పురోగతి లేదని సెంటర్ ఇన్చార్జిలను అడిగితే వివిధ కారణాల సాకుతో రైతులకు నిద్రలేకుండా చేస్తున్నారని ఆరుగాలం కష్టపడి పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయక రైతులకు అనేకమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైతుల బాధ ఎవరికి కనబడడం లేదని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఎన్ని సమస్యలు ఏర్పడుతున్నాయని. కోతలు మొదలైన ఇన్ని రోజులైనా ధాన్యం కొ నడం లేదని. కొనుగోలు ప్రక్రియ పాతదే కదా.. ఎందుకు ఇన్ని ఇబ్బందులని అసలు వడ్లు ప్రభుత్వం కొంటుందా.. మిల్లర్లు కొంటున్నారా?రైతులపై ఎందుకీ వివక్ష అంటూ మండిపడ్డారు ఇప్పుడు కొత్తగా ఈ ప్రభుత్వం వచ్చి చేస్తున్నదేమి లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా మిల్లర్లకు ఇంటర్‌నేషనల్ నిబంధనలు ఏమైనా పెట్టారన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. అసలు ప్రభుత్వం కొంటుం దా.. మిల్లర్లు ధాన్యం కొంటున్నారా! కొనుగోలు కేంద్రాల కాడికి అధికారులు వెంట పోలీసులను తీసుకొస్తారని, మా సమస్య చెప్పాలన్న కూడా ఇబ్బందులు కల్పిస్తున్నారని ఆవేదన చెందారు. కాంగ్రెస్ హయాంలో ఇలా రైతులను ఎందుకు దిగజార్చుతున్నారని, ధాన్యం కొనుగోళ్లలో గతంలో ఎప్పుడు లేనంతంగా నష్టాలను రైతులకు కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పక్షాన ఎవరూ నిలబడటం లేదని, అధికారులు రావడం, ఏదో ఒకటి చెప్పి వెళ్లడం




తప్పా ఏ ఏం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి తరలించాలని వర్షాకాలం సమీపిస్తున్న రైతుల్లో ఆందోళన మొదలైందని ఆరుగాలం కష్టపడి పండించడం పంట వర్షానికి ఏమైపోతుందో అన్న భయంతో కొంతమంది అయోమయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున మహిళ రైతులు రైతులు పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యలపై గ్రామ సభలో తీర్మానం

ముధోల్: 17మే(తెలంగాణ పత్రిక)

మండలంలోని విట్టోలి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ కాలేవార్ రుచిత -దిగంబర్, వార్డు సభ్యులతో శనివారం గ్రామ సభను తీర్మానం చేశారు. గ్రామంలో కొన్ని ఏళ్ల క్రితంగా విరిగిన స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను వేయాలన్నారు. హనుమాన్ ఆలయం నుండి స్మశాన వాటిక, బుద్ధ విగ్రహం నుండి దత్తాత్రేయ గుట్ట వరకు కొత్త విద్యుత్ స్తంభాలను వేయాలని ఏఈ శ్రీకాంత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ వెంటక నర్సయ్య, గ్రామస్తులు కృష్ణ, శంకర్ తో పాటు తదితరులున్నారు.



# శనిదేవునికి భక్తుల పూజలు

తానూర్:16మే(తెలంగాణ పత్రిక)



తానూర్ మండలంలోని జవుల(బి) గ్రామంలో శనివారం అమావాస్య కావడంతో శని దేవుని పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనిదేవుని ఆలయంలో ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు నువ్వుల నూనెతో అభిషేకాలు చేసి, పూలమాలలు సమర్పించి, దీపారాధనలు చేశారు. శని దోషాలు తొలగి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని మొక్కులు చెల్లించుకు న్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ప్రతి అమావాస్య రోజున ఇక్కడ శనిదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని గ్రామస్తులు తెలిపారు.

## 48 ఎకరాల ప్రభుత్వ భూమి తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి

-ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు, చట్టవిరుద్ధ పట్టాలపై కఠిన చర్యలు
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మే 16 ( తెలంగాణ పత్రిక )



ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని సర్వే నెం. 273లో ప్రభుత్వ భూములపై జరిగిన అక్రమ ఆక్రమణలు, చట్టవిరుద్ధ రికార్డు నమోదులపై విచారణ చేపట్టి ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే నెం. 273లో మొత్తం 130.00 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, అందులో దాదాపు 59.00 ఎకరాలు కాస్తులో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అందులో సుమారు 48.00 ఎకరాల భూమిని 23 మంది రైతులు అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండానే రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకుని మొఖాపై సాగు చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో Land Encroachment Act, 1905 ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి విచారణ నిర్వహించిన అనంతరం, రికార్డులను సమగ్రంగా పరిశీలించి వారు పొందిన పట్టాదారు హక్కులు చెల్లవని నిర్ధారించినట్లు తెలిపారు. తదనంతరం తహశీల్దార్, ధర్మారం ఆధ్వర్యంలో సుమారు 48.00 ఎకరాల ప్రభుత్వ భూమిని గట్లు చదును చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణ చట్టరీత్యా శిక్షార్హమని హెచ్చరిస్తూ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎవరైనా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి ఉన్నా, చట్టవిరుద్ధంగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకుని ఉన్నా, స్వచ్ఛందంగా సంబంధిత తహశీల్దార్ల ద్వారా ప్రభుత్వానికి అప్పగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. లేనిపక్షంలో గుర్తించిన వెంటనే అక్రమ పట్టాలను రద్దు చేసి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంతో పాటు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన, క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు.

## రోడ్డు పనులు పరిశీలించిన కలెక్టరు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 16 (తెలంగాణ పత్రిక):

హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు రూ.77.20కోట్లతో నాలుగు వరసల రోడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్డు వెంబడి చెట్లు కటింగ్, పొదల తొలగింపు ప్రక్రియ దాదాపు పూర్తి అయిందని ఎలక్ట్రిక్ స్తంభాల షిఫ్టింగ్ పనులు సైతం వేగంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, కాంట్రాక్టర్ జాయింట్ పర్యవేక్షణ చేసి మున్సిపల్ ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న చెట్లు కటింగ్, మార్నింగ్ చేసిన వరకు నివాసాలను తొలగించే ప్రక్రియ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలోపు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. దకలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్ లక్ష్మా రెడ్డి, విద్యుత్ శాఖ డిఈ, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూములు రక్షించి కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 16

జగిత్యాల మండలం నర్సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి రక్షించి కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సర్వే నంబర్లు 437, 251లో అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని పేద విద్యార్థుల కోసం విశ్వవిద్యాలయం నిర్మించాలని కోరారు. ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మార్కండేయ దేవాలయంలో శనీశ్వరుడి జయంతి పూజలు ఘనంగా నిర్వహణ



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 16

జగిత్యాల పట్టణంలోని భక్త మార్కండేయ దేవాలయంలో శనీశ్వరుడి జయంతి సందర్భంగా శనివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు తైలాభిషేకాలు, అర్చనలు, హారతీ పూజ లలో పాల్గొన్నారు. నల్ల వస్త్రాలు,నువ్వులు, కొబ్బరికాయలతో స్వామివారిని ప్రార్థించారు.ఆంజనేయస్వామికి కూడా ప్రత్యేక పూజలు చేశారు.శని దేవుడి అనుగ్రహంతో అడ్డంకులు తొలగి కోరికలు నెరవేరుతాయని అర్చకులు తెలిపారు.

## పచ్చిరొట్టె ఎరువులతో వరి పంటలో అధిక లాభాలు

-అగ్రికల్చర్ రీసెర్చ్ శాస్త్రవేత్త మధుకర్..



వీణవంక ప్రతినిధి, మే 16( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం వల్బాపూర్ గ్రామ రైతు వేదికలో శనివారం రైతు ముంగిట్లో శాస్రవేత్త లు కార్యక్రమం లో భాగంగా రైతులకు వ్యవసాయంపైన అవగాహనా కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో శాస్త్రవేత్త మధుకర్ మాట్లాడుతూ.. వరి పంటలో వెరైటీలను గురించి అవగాహన కల్పించారు. వరి పంటలో పచ్చి రొట్టె విత్తనాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమం లో అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్ర వేత్త మధుకర్ , ఏవో గణేష్, ఏఈఓ సంగీత, వల్బాపూర్ సర్పంచ్ అందె శ్రీమతి- కుమార్, బేతిగల్ సర్పంచ్ చొప్పరి సారమ్మ - సారయ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

-డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 16



జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మోతెవాడ పట్టణ ఆరోగ్య కేంద్రం నుంచి ఓల్డ్ బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ జి.సుజాత, ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్చన మాట్లాడుతూ నిల్వ నీరు, పాత టైర్లు, కూలర్లు, కొబ్బరి బొండాల్లో నిలువ ఉన్న నీటిలో దోమలు పెరుగుతాయని తెలిపారు. ప్రతి రోజు డ్రై డేగా పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. జిల్లాను డెంగ్యూ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని వైద్య సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోతే వాడ ఆరోగ్య కేంద్ర సిబ్బంది,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీలో పనిచేసి లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిన సభ్యులకు రివార్డులను అందజేసిన ఎస్పీ రోహిత్ రాజు







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 16

ఇటీవల పోలీసులు ఎదుట లొంగిపోయిన మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ క్యాడర్లకు చెందిన 10 మంది సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంజూరైన రివార్డులను శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన చేతుల మీదుగా అందజేశారు.మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సమయంలో వారి క్యాడర్ ను బట్టి తెలంగాణ ప్రభుత్వం రివార్డులను ప్రకటించింది.10 మంది సభ్యులకు గాను 55,60,000/-(యాభై ఐదు లక్షలు) రూపాయలను ఎస్పీ చెక్కుల రూపంలో అందజేశారు. ప్రత్యేక చొరవ తీసుకొని లొంగిపోయిన వారందరికి ప్రభుత్వం తరఫున రావాల్సిన రివార్డు నగదును ఎస్పీ రోహిత్ రాజు అందజేశారు. రివార్డులను అందుకున్న వారిలో స్టేట్ కమిటీ మెంబెర్ – 01,డివిజనల్ కమిటీ మెంబర్స్ – 01, ఏరియా కమిటీ మెంబెర్స్ – 06, దళ సభ్యులు – 02 లు ఉన్నారు. ప్రస్తుతం వారి స్థితిగతుల గురించి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. రివార్డులను అందుకున్న సభ్యులకు ఎస్పీ కొన్ని సూచనలను చేశారు. రివార్డుల ద్వారా అందుకున్న నగదును విలాసాలకు ఉపయోగించకుండా,సక్రమ పద్ధతిలో జీవనోపాదికి ఉపయోగపడేలా వాటిని ఖర్చు చేసుకోవాలని సూచించారు. జిల్లా పోలీసులు చేపట్టిన “ఆపరేషన్ చేయూత” కార్యక్రమానికి ఆకర్షితులై లొంగిపోయిన మావోయిస్టులకు జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసంతో పాటు ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందిస్తున్నామని తెలియజేశారు.

# ఇంధన ధరల పెంపుపై కాంగ్రెస్ ఆగ్రహం

-మాయమాటలు చెప్పడంలో ప్రధాని మోడీ దిట్టా
-కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం దాసోహం
-డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 16

కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ఆయిల్ కంపెనీలు అన్నిటిని ప్రైవేటు పరం చేయడం వల్ల ఆయిల్ కంపెనీలు ఇష్టం వచ్చినట్టుగా ధరలు పెంచుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్టుగా వ్యవహరిస్తుందని డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మండిపడ్డారు. కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వంఉందా లేదా అన్నట్టుగా అనిపిస్తుందన్నారు. ప్రభుత్వానికి ఇందన కంపెనీల మీద నియంత్రణ లేదని, ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంబడి ధరలుపెంచి ప్రజలకు అధిక భారాన్ని మోపుతున్న నరేంద్ర మోడీ ప్రజాగ్రాహానికి గురి కాక తప్పదన్నారు. కేంద్రంలో ఉంది ప్రజల ప్రభుత్వం కాదని ఇది కార్పొరేట్ బడా పెట్టుబడిదారుల ప్రభుత్వమని ఆరోపించారు. సమస్యలకు పరిష్కారం చూపడం చేతకాక సందర్భానుసారంగా ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారాన్ని నిలబెట్టు కోవడంతో పాటు ప్రజలం



మోసగించే విద్యలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పి.హెచ్.డి చేసారని ఎద్దేవా చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచి ప్రజల మీద పారం మోపడం సరైనది కాదని, పేద, మధ్యతరగతి ప్రజలపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మాట తప్పిన బిజెపి బెంగాల్, తమిళనాడులో ఎన్నికల చివరి దశకు ముందు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవని చెప్పి.. ఇప్పుడు పెంచడం ద్వారా ఓటర్లను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గిన సమయంలో కేంద్రం ప్రజలకు అనుకూలంగా ధరలు తగ్గించే విధంగా స్పందించని కేంద్ర ప్రభుత్వం ”ఇప్పుడు రూ.3 పెంచి, ఇంకా మరింత ధరలు పెరిగే సంకేతాలు ఇస్తు, నిత్యావసర వస్తువుల ధరలపై అదనపు భారం మోపి పేదల, సామాన్య ప్రజల నడ్డి విరచడమే బీజేపీ విధానమని విమర్శించారు. 12 ఏండ్లలో అంతర్జాతీయంగా చమురు ధరలు అత్యల్ప స్థాయికి చేరినా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ప్రయోజనం కల్పించలేదని చెప్పారు. నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దేశ ప్రజలపై ప్రేమే ఉంటే ఆ భారాన్ని ప్రభుత్వం భరించాలి తప్ప ప్రజల మీద మోపకూడదని మండిపడ్డారు. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించక పోతే రాబోయే రోజుల్లో ప్రజలు రోడ్డెక్కి చేసే పోరాటాలకు మోడీ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ స్పోక్ పర్సన్, రైల్వే బోర్డు మెంబెర్ వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ కాంగ్రెస్ పార్టీ మాజీఅధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మే 20న మందుల దుకాణాల బంద్





-తాసిల్దార్, ఎస్సైలకు వినతి పత్రం సమర్పణ

మంగపేట:మే,16(తెలంగాణ పత్రిక)

అంతర్జాలం (ఆన్‌లైన్) ద్వారా మందుల అమ్మకాలను నిరసిస్తూ ఈ నెల 20న దేశవ్యాప్తంగా చేపట్టనున్న మందుల దుకాణాల బంద్‌ను విజయవంతం చేయాలని మంగపేట మండల మెడికల్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.ఈ బంద్ ఉద్దేశాన్ని వివరిస్తూ అసోసియేషన్ ప్రతినిధులు మండల తాసిల్దార్ రవీందర్ మరియు మంగపేట రెండవ ఎస్సై శ్రీకాంత్‌లకు వినతి పత్రాలను అందజేశారు. అఖిల భారత కెమిస్ట్స్ మరియు డ్రగ్గిస్ట్స్ సంఘం కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ అంతర్జాలంలో మందుల అమ్మకాలను ప్రోత్సహించడం వల్ల స్థానిక చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఫార్మసీ రంగానికి సంబంధించి నెలకొన్న పలు ఇతర సమస్యల పరిష్కారం కోసమే ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పిలుపుతో దేశవ్యాప్తంగా సుమారు 12.40 లక్షలకు పైగా మందుల దుకాణాలు మూతపడనున్నాయని వివరించారు.ప్రజారోగ్యాన్ని, స్థానిక వ్యాపారుల ప్రయోజనాలను దెబ్బతీసే విధానా లకు వ్యతిరేకంగా జరిగే ఈ బంద్‌కు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, కార్యదర్శి సామల సాంబశివరావు, కోశాధికారి శ్రీనివాసరెడ్డి మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు ఉత్తమ గుర్తింపు ప్రశంసా పత్రాలను అందించిన మున్సిపల్ చైర్మన్

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 15 (తెలంగాణ పత్రిక):

జిల్లా కేంద్రమైన మెదక్లో జరిగిన డ్యాన్స్ ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్న వెల్దుర్తి పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఉత్తమ పురస్కారాలు అందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు.శనివారం మెదక్లో ప్రభుత్వ పాఠశాలలవిద్యార్థులకు విద్యా వారోత్సవాల్లో భాగంగా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రోగ్రాము లలో స్థానిక విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభ కనబరిచిన లిఖిత స్పందన సౌమ్య మౌనిక స్వాత్విక మేఘన ప్రణీత కృష్ణవేణి శ్రేయ లకు మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక ప్రశంస పత్రాలను అందజేశారు. పాఠశాల విద్యార్థులకు మంచి ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు రావడంతో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు ఆనందం



వ్యక్తం చేశారు.

# స్వలాభం కోసం తప్పుడు సమాచారం

**-ఇసుక సోసైటీ సభ్యుల ఆగ్రహం**

మంగపేట,మే16(తెలంగాణ పత్రిక )


వాడగూడెం, రమణక్కపేట, అఖినేపల్లి మల్లారంలో గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఇసుక సొసైటీలను రద్దు చేయాలని కొందరు స్వార్థపరులు చూడటం సరికాదని ఇసుక సోసైటీ సభ్యు లు మండిపడ్డారు. శనివారం మంగపేట మండలం వాడ గూడెంలో శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీ సోసైటీ సభ్యులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీ సోసైటీ కార్యదర్శి మడి సాయి కిరణ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతాల్లో అత్యంత వెనుక బడి ఉన్న గిరిజ నులకు,గ్రామ స్థానికు లకు ఉపాధి కల్పిం చేందుకు ఇసుక క్వారీల నిర్వహణ బాధ్యతలు గిరిజన సొసైటీలకు ఇచ్చి ఈ సొసైటీలను ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. కానీ కొంతమంది కావాలని మూడు గ్రామాలలో నిర్వహి స్తున్న ఇసుక సొసైటీ లను రద్దు చేయడం కోసం అధికారులకు తప్పుడు సమాచారం అందజేస్తూ అధికారు లను తప్పుదారి పట్టి స్తున్నారని అన్నారు.



ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకొని గిరిజనుల గ్రామాల ప్రజల అభివృద్ధికి దోహద పడాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మడిశోభన్, వెంకటేశ్వర్లు, మడి ఎర్రయ్య, మడి సత్యమ్,చింత ముత్తయ్య, పోలేబోయిన శ్రీనివాస్, మడి మోహన రావు, మడి సాయికుమార్, మడి సంజయ్ కుమార్, వాసం పవన్, మొగిలిపల్లి రాంబాబు,మోడెమ్ లక్ష్మణ్, చింత జీవన్,మడి వేణు గోపాల్, కుంజా లక్షి నారాయణ, జారా నర్సింహా రావు, మడి అజయ్ కుమార్, పోలేబోయిన రవ రాజు, బడి నర్సయ్య,పూనెం బీమయ్య, పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో ఘనంగా ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభం







**-రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలోవందలాదిమందికి ఉచిత కంటి పరీక్షలు**

**-నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఈ ఐ క్యాంపులు నిర్వహిస్తానని**

**-రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 16 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో శనివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఘనంగా ప్రారంభమైంది. నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి తన సొంత నిధులతో రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఐ క్యాంప్‌ను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు, సర్జన్ల బృందం ఆధునిక పరికరాలతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తోంది. కంటి శుక్లం, మెల్లకన్ను, గ్లకోమా, రెటీనా సమస్యలు, దూరదృష్టి, హ్రస్వదృష్టి వంటి వివిధ కంటి సమస్యలను గుర్తించి రోగులకు తగిన వైద్య సూచనలు అందిస్తున్నారు. పరీక్షల్లో ఆపరేషన్ అవసరమని తేలిన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆపరేషన్లు నిర్వహించి రోగులకు రవాణా, భోజనం, వసతి సౌకర్యాలను రాజన్న ఫౌండేషన్ పూర్తిగా ఉచితంగా కల్పించనుంది. అలాగే శస్త్రచికిత్స అనంతరం అవసరమైన మందులు, నాణ్యమైన కళ్లద్దాలను కూడా ఉచితంగా అందజేయనున్నారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన ఈ శిబిరానికి వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల నుంచి వందలాది మంది ప్రజలు తరలివచ్చారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై తమ కళ్లను పరీక్షించించుకున్నారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తేవడమే రాజన్న ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. శిబిరం సజావుగా సాగేందుకు ఫౌండేషన్ వాలంటీర్లు, స్థానిక



నాయకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. రోగులకు మంచినీరు, భోజన సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మన్ కార్యదర్శి తలారి మల్లేష్, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, వెల్దుర్తి పట్టణ అధ్యక్షులు మల్లేష్ చారి, సొసైటీ డైరెక్టర్ కిష్ట గౌడ్, జీతయ్య గారి కృష్ణ, పలు గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియను పర్యవేక్షణ చేయాలి

**-సరిపడా వాహనాలు సమకూర్చి ధాన్యం తరలింపునకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**-ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయాలి**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 16, తెలంగాణ పత్రిక

ధాన్యం సేకరణ ప్రక్రియలో నిమగ్నమైన అధికారులు అప్రమత్తంగా ఉండి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని, ధాన్యం తరలింపు, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీలో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం, వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఆర్డీఓ లు, పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా, మెప్మా, మార్కెటింగ్, మార్క్ ఫెడ్, కార్మిక శాఖ అధికారులు, అన్ని మండలాల ప్రత్యే కాధికారులు, తహసీల్దార్లు, ఏపీఎం లు, ప్యాక్స్ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడం పై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని, వాహనాలు సమకూర్చకపోతే సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, హమాలీల సంఖ్యను డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని ఆదేశించారు. ఏపీఎం లు ప్రత్యేకంగా దీనిపై దృష్టి సారించి తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద ఉన్న పరిస్థితులను పర్యవేక్షణ చేయడానికి కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా, సజావుగా పూర్తి చేసేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని, సెలవు రోజుల్లో సైతం అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలతో సమస్యలు పరిష్కరించేందుకు ఆస్కారం ఉంటుందని, తమ పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ సూచనలు చేయాలని సూచించారు.



## చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి




ముధోల్: 17మే(తెలంగాణ పత్రిక)

చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవల సంస్థ (డీ ఎల్ఎస్ఏ) సీనియర్ సివిల్ జడ్జి రాధిక అన్నారు. శనివారం ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.బాల్యం చదువుకే పరిమితం కావాలని, పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని స్పష్టం చేశారు. పోక్సోచట్టం, పిల్లలపై జరిగే లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించే ఈ చట్టం గురించి క్షుణ్ణంగా వివరించారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. అమ్మాయికి 18 , అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాల న్నారు. గ్రామంలో యువత మత్తు పదార్థాలు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధన పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని తల్లిదండ్రులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సర్వేశ్ , ఎస్సై బిట్ల పెర్సిస్, సఖి కేంద్రం సీఏ స్వాతి రాణి, డీఎంసీడబ్ల్యు సవిత,కవిత, లావణ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద 108 సేవలు



కోటగిరి తెలంగాణ పత్రిక మే 16.

ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిమిత్తం వేసవికాలం ఎండ ప్రభావం తీవ్రంగా ఉండడంతో విద్యార్థుల దృష్టి పట్ల పరీక్ష కేంద్రాల వద్ద 108 సేవలు వినియోగించుకోవాలన్నారు .విద్యార్థులకు ఎటువంటి ఆటంకం కలగకుండా 108 సేవలు వినియోగించుకునేలా పరీక్ష కేంద్రాల వద్ద 108 సేవలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ప్రభుత్వ కళాశాల వద్ద పోతంగల్ 108 సిబ్బంది టెక్నీషియన్ కె. నారాయణ పైలెట్ ఎండి. కలీం పరీక్ష కేంద్రాల వద్ద ఉండి సేవలు అందించే విధంగా నిజామాబాద్ సూపర్వైజర్ స్వరాజ్ ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ పోతంగల్ 108 సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడంతో పరీక్ష కేంద్రాల వద్ద సప్లమెంటరీ పరీక్ష కేంద్రాలు పూర్తయ్యే వరకు 108 సేవలు అందించేలా చూడాలని ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ మరియు సూపర్వైజర్ స్వరాజ్ పోతంగల్ 108 సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మల్లయ్య ఆశ వర్కర్లు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారుల ఆవేదన

**-సరఫరా నిలిపివేత.. ఏజెన్సీ మార్పుకు అడ్డంకులు..!**

**-సమ్మక్క సారక్క గ్యాస్ ఏజెన్సీపై వినియోగదారుల ఆరోపణలు**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్, మే 16 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి ప్రాంతంలో పనిచేస్తున్న సమ్మక్క సారక్క ఇండియన్ గ్యాస్ ఏజెన్సీపై వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ల సరఫరా సక్రమంగా చేయకపోవడంతో పాటు, ఇతర గ్యాస్ ఏజెన్సీలకు కనెక్షన్ మార్పిడి చేసుకునేందుకు అవసరమైన అనుమతులు కూడా ఇవ్వడం లేదని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పాత కనెక్షన్ పత్రాలు, వినియోగదారుల పేర్లతో ఉన్న డాక్యుమెంట్లు సమర్పించినప్పటికీ సంబంధిత ఏజెన్సీ అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. గ్యాస్ బుకింగ్ చేసిన తరువాత కూడా సిలిండర్లు సమయానికి అందక మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొంతమంది వినియోగ దారులు తమ పేర్లపై ఉన్న గ్యాస్ కనెక్షన్లను ఇతర ఏజెన్సీలకు మార్చుకో వాలని ప్రయత్నించినా, ఎన్ఓసీ మరియు అవసరమైన పత్రాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ప్రజలు నెలల తరబడి గ్యాస్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలని, గ్యాస్ సరఫరాలో పారదర్శకత తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వినియోగదారుల హక్కులను కాపాడేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

## జిల్లా స్థాయి పెయింటింగ్ పోటీల్లో కొంగరకలాన్ విద్యార్థినికి ద్వితీయ బహుమతి



ఇబ్రహీంపట్నం మే 16 (తెలంగాణ పత్రిక )

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన పెయింటింగ్ (చిత్రలేఖనం) పోటీలలో ఇబ్రహీంపట్నం మండలం,కొంగరకలాన్ గ్రామానికి చెందిన విద్యార్థిని ప్రతిభ చాటింది.కొంగరకలాన్ లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న ఎ.లాస్య జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ (రెండవ) బహుమతిని కైవసం చేసుకుంది.శనివారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా లాస్య ఈ బహుమతిని,ప్రశంసా పత్రాన్ని అందుకుంది.జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు,మండలానికి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థిని ఎ.లాస్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం ఏఏపి చైర్మన్ శ్రీమతి టి.సునీత ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో లాస్య మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## సిటీ స్కాన్ పరికరాన్ని తక్షణమే రోగులకు అందుబాటులోకి తీసుకురావాలి

-వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా

ఎల్బీనగర్ మే 16 (తెలంగాణ పత్రిక )




వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా ఆధ్వర్యంలో శనివారం వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో సూపరింటెండెంట్ నాగేందర్ ని కలిసి సిటీ స్కాన్ పరికరాన్ని తక్షణమే రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చింతల రవికుమార్ మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సహకారం,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌కు సిటీ స్కాన్ పరికరం కేటాయించబడిందని తెలిపారు.అయితే ఇప్పటివరకు ఆ పరికరం ప్రజలకు అందుబాటులోకి రాకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలు,అత్యవసర వైద్య సేవలు అవసరమైన రోగులు సిటీ స్కాన్ సేవలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని, కాలనీవాసులు ఈ సమస్యను తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించినట్లు తెలిపారు. అవసరమైతే ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి మరోసారి తీసుకెళ్లి,అతి త్వరలోనే సిటీ స్కాన్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరడం జరుగుతుంది అని చింతల రవికుమార్ కోరారు. ఇట్టి విషయమై హాస్పిటల్ సూపరింటెండెంట్ నాగేందర్ సానుకూలంగా స్పందించి, వారం రోజుల్లోపు సిటీ స్కాన్ పరికరాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొలిశెట్టి సంజయ్ కుమార్, ఫేస్-4 కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ శ్రీధర్ రావు,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు లగ్గొని శ్రీధర్ గౌడ్,ఉపాధ్యక్షులు ఆనంద్ రాజు,పార్థివాడ బస్తీ అధ్యక్షులు శక్తి కిషోర్, పరమేశ్వర్ గౌడ్, విజయ్, కిషోర్, వంశీధర్ తదితర నాయకులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వేసవిలో ఈతకు వెళ్లి మృత్యువాత

ఊర్కొండ మే 16 (తెలంగాణ పత్రిక)





నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట గ్రామ శివారులో ఉన్న బావిలో ఈతకు వెళ్లి ప్రాణం పోగొట్టుకున్న ఘటన శనివారం చోటుచేసుకుంది.కాలే అనిల్ తండ్రి కృష్ణయ్య, వయస్సు 20, చౌదరపల్లి గ్రామం తలకొండపల్లి మండలం. అతను తమ పెద్దమ్మ వర్కల మల్లమ్మ భర్త బొజ్జయ్యా ఊరుకొండపేటలో నివాసం ఉంటూ శనివారం గ్రామ శివారులో ఉన్న బావిలో ఈత కొడుతున్న సమయంలో అకస్మాత్తుగా నీళ్లలో మునిగిపోవడం జరిగింది.పోలీస్ సిబ్బంది మరియు టీజీఎస్డి రెస్క్యూ టీం సమాచారం అందిన వెంటనే స్పందించి మృత దేహాన్ని బయటకు తీశారు.తదనంతరం మృత దేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.మృతుడి తల్లిదండ్రులు సిఫార్సు మేరకు ఎస్సై కృష్ణదేవ ఈ ఘటనపై దర్యాప్తు చేపడతామని తెలిపారు.

# సిరిసిల్లకు అదనపు బస్సులు వెంటనే నడపాలి.. లేకపోతే డిపో ముట్టడి తప్పదు: కంచర్ల రవి గౌడ్ హెచ్చరిక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 16, తెలంగాణ పత్రిక



సిరిసిల్ల బస్టాండ్ వద్ద బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో శనివారం భారీ ధర్నా నిర్వహించి, హైదరాబాద్‌కు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, సిరిసిల్ల నుంచి హైదరాబాద్ కు సరిపడా బస్సులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు హైదరాబాద్‌కు ప్రయాణి స్తున్నప్పటికీ ప్రభుత్వం సరైన రవాణా సౌకర్యం కల్పించడంలో విఫలమైందన్నారు. వేములవాడ నుంచి వచ్చే బస్సులు అక్కడికే నిండిపోవడంతో సిరిసిల్ల ప్రయాణికులకు సీట్లు దొరకక గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నదని తెలిపారు.నాలుగు గంటల పాటు నిల్చుని ప్రయాణించడం ప్రజలకు తీవ్రమైన ఇబ్బందిగా మారిందన్నారు. ప్రభుత్వం సిరిసిల్ల ప్రజలపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపించిన ఆయన, మాజీ మంత్రి కేటీఆర్ పై కక్ష సాధింపుతోనే సిరిసిల్లకు అదనపు బస్సులు కేటాయించడం లేదనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఉదయం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సిరిసిల్ల డిపో నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని డిమాండ్ చేశారు. పది రోజులలో సమస్యను పరిష్కరించి అదనపు బస్సులు ఏర్పాటు చేయకపోతే విద్యార్థులతో కలిసి భారీ స్థాయిలో డిపో ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మట్టే శ్రీనివాస్, ఆరెల్లి వినయ్ కుమార్, సాదు శేఖర్, బాల్యాల ప్రవీణ్, ఎండి అజ్జు, లింగంపల్లి అబ్బి, పవన్, కోడం వెంకటేశం, అల్వాల లక్ష్మణ్, మాగంటి భాను, ధనుష్ రాజు, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అనంతపల్లి కొనుగోలు కేంద్రంలో రైతుల ఆవేదన.. వెంటనే వడ్ల కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 16, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని బీఆర్ఎస్ నాయకుడు మల్లారపు చందు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో కష్టాలు పడుతూ, అరుగలం శ్రమించి పంటలు పండించిన రైతులకు కొనుగోలు కేంద్రంలో సరైన సౌకర్యాలు లేకపోవడం బాధాకరమన్నారు.రైతులు తమ వడ్లను కేంద్రానికి తీసుకొచ్చిన తరువాత కూడా రోజులు తరబడి వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. వడ్ల లోడింగ్ కోసం రైతుల దగ్గర నుండి లారీలకు బస్తాకు రూ.3 చొప్పున వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే పంట పండించడానికి పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులపై అదనపు భారం మోపడం అన్యాయమని అన్నారు.కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలు కూడా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ముఖ్యంగా తాగునీటి సదుపాయం లేక రైతులు ఎండలో గంటల తరబడి ఉండాల్సి వస్తోందని, అధికారులు వెంటనే మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రతిరోజూ కేవలం ఒకటి లేదా రెండు లారీలు మాత్రమే రావడంతో వడ్ల తరలింపు ఆలస్యం అవుతోందని, కనీసం రోజుకు 2 నుంచి 3 లారీలు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో రైతుల వడ్లు త్వరగా కొనుగోలు చేసి మిల్లులకు తరలించే అవకాశం ఉంటుందని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి రైతులు తీసుకొచ్చిన వడ్లను ఆలస్యం చేయకుండా కొనుగోలు చేసి, రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని బీఆర్ఎస్ నాయకుడు మల్లారపు చందు పేర్కొన్నారు. రైతుల శ్రమకు తగిన గౌరవం ఇవ్వాలని, కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# చండూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

-మన ప్రాంతం మన బాధ్యత పేరుతో బ్రోచర్ విడుదల

చండూర్ తెలంగాణ పత్రిక మే 16



ప్రజల మన్ననలు పొందుతున్న చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం చండూరు: చండూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం నాడు ఆయన మున్సిపాలిటీ పాలకవర్గం మరియు మున్సిపల్ కమిషనర్ మల్లేశంతో కలిసి శనివారం నాడు 10 అంశాలతో కూడుకున్న " మన ప్రాంతం- మన బాధ్యత'' అనే బ్రోచర్లను మున్సిపాలిటీ కార్యాలయం నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మన ఇంటి నుండి ప్రారంభమైన చిన్నచిన్న అడుగులు... చండూరు మున్సిపాలిటీకి పెద్ద మార్పు అవుతుందని అన్నారు. ప్రజలందరూ బాధ్యతతో మెలగాలని, చండూరు పరిశుభ్రత మరియు అభివృద్ధికై 10 అంశాలను ఈ బ్రోచర్లో వివరించామని, ఇందులో చెప్పిన విధంగా చండూరుఅభివృద్ధికై మున్సిపాలిటీలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు. మెయిన్ రోడ్డు మీద ఫ్లెక్సీలు ఉండకూడదని, రోడ్డుకిరువైపులా డ్రైనేజీకి బయటి భాగాల్లోనే ఫ్లెక్సీలుపెట్టాలని తెలిపారు. మెయిన్ రోడ్లపై చెత్తను పోయరాదని, చెత్తబుట్టలను వాడి మున్సిపాలిటీ చెత్తను సేకరించే వాహనాలు వచ్చినప్పుడు వేయాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో పందులు ఉండకుండా చర్యలు ప్రారంభ మయ్యాయని, పెంపకం దారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చామని తెలిపారు. మెయిన్ రోడ్లపై వ్యాపారం నిర్వహించే తోపుడు బండ్లు డ్రైనేజీ బయట భాగంలో పెట్టుకోవాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వృధాగా ఎక్కడైనా నీరు పోతే మున్సిపాలిటీకి తెలియపరచాలని తెలిపారు. ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరగకుండా ప్లాట్ల యజమానులు చూసుకోవాలన్నారు. ప్లాస్టిక్ ను వాడకుండా కాగితము మరియు బట్ట సంచులను వాడాలని తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న గృహములకు అనుమతినితీసుకోవాలని, ఇంటి పన్ను చెల్లించాలని, దుకాణందారులు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలన్నారు. ప్రజలను చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాల న్నారు. వీటితోపాటు ప్రజలు సెల్ ఫోన్ లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, డ్రగ్స్ ఎవరైనా వాడుతున్నారని తెలిసే తెలిస్తే పోలీసులకు తెలపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని పైన తెలుపబడిన అన్ని అంశాలతో ఉన్న బ్రోచర్లను విడుదల చేసి ప్రజలను చైతన్యపరు స్తున్నామని తెలిపారు. వీటన్నింటిని చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం విజయవంతం చేయుటకు కంకణ బద్ధులై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే పరిశు భ్రతలో భాగంగా చండూరులోని అన్ని డ్రైనేజీల్లో ప్రతినెలా బ్లీచింగ్ చల్లిస్తున్నామని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నామని, ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయిస్తున్నామని, మున్సిపాలిటీలోని అన్ని కాలనీలలో మంచినీటిని అందిస్తున్నామని, త్వరలోనే సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, మున్సిపాలిటీని అభివృద్ధిలో పయనింపజేస్తూ, ప్రజల మనలను పొందుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కమిషనర్ మల్లేశం, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, బుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, మొగుదాల వెంకన్న, షరీఫ్, సాయిరాం, అరవింద్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

-భూంపల్లి ఎస్ఐ హరీష్ గౌడ్.

దుబ్బాక, మే16 (తెలంగాణ పత్రిక):



ప్రజలు విలువైన బంగారు ఆభరణాలు ధరించి రాత్రి వేళలో ఇండ్లకు తాళాలు వేసి ఆరు బయట, డాబాల పైన పడుకోవడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువ ఉందని శనివారం భూంపల్లి ఎస్ఐ హరీష్ గౌడ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అక్బర్ పేట భూంపల్లి మండలంలోనీ ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని, విలువైన ఆభరణాలను, ఇంట్లో ఉంచి తాళం వేసి, రాత్రి వేళలో ఆరుబయట నిద్రించడం అంత మంచిది కాదని అలా చేస్తే ఇంకా ఎక్కువ దొంగతనాలు జరగడానికి ఎంతో ఆస్కారం ఉంటుందని, అలా చేయకూడదని విజ్ఞప్తి చేశారు. రాత్రి వేళలో గ్రామాలలో ఎవరైనా అనుమా నాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# వివిధ పాఠశాలలలో వేసవి శిబిరాలు నిర్వహించిన ఉపాధ్యాయులు







ఓదెల/తెలంగాణ పత్రిక (మే 16)

ఓదెల మండలంలోని వివిధ పాఠశాలలో వేసవి శిబిరాలు నిర్వహించారు ఈ కార్యక్రమం పోత్కపల్లి పి ఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో మరియు ఇతర పాఠశాలలో వేసవి శిబిరాలను ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని అధికారులు శనివారం సందర్శించారు ఈనెల 12 నుండి విద్యార్థులకు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మెగా డాన్స్ క్రాఫ్ట్ డిజిటల్ లెర్నింగ్ కాళీ గ్రాఫిలలో శిక్షణ ఇస్తున్నారు ఈ సందర్భంగా ఎంఈఓ వై రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో కాలి గా ఉండకుండా ప్రభుత్వం.ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని శిబిరాల్లో ప్రధానంగా క్రీడలు వ్యాయామం యోగ కరాటే స్కిటింగ్ స్విమ్మింగ్ క్రికెట్ మరియు ఇతర ఆటలు కలల సృజనాత్మకత చిత్రలేఖనం డ్రాయింగ్ నృత్యం డాన్స్ సంగీతం క్రాఫ్ట్ వర్క్స్ మరియు వ్యక్తిగత నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్ వ్యక్తిగత వికాసం పబ్లిక్ స్పీకింగ్. జ్ఞానార్జన వేద గణితం రోబోటిక్ కోడింగ్ మరియు పుస్తక పఠనం సందర్భోసిత ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు విద్యార్థులు వీటన్నిటిని సద్వినియోగం చేసుకొని మీ నైపుణ్యతను పెంచుకోవాలని కోరారు విద్యార్థులు మంచి నైపుణ్యత కలిగి ఉండాలని ప్రతి ఒక్కదానిపై అవగాహన ఎంతో అవసరం అని అన్నిటిని విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై రమేష్ తో పాటు ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఫిజికల్ డైరెక్టర్ హరికృష్ణ మరియు సంధ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి





-MDO కార్యాలయంలో పదవ తరగతి టాపర్లను సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి మే 16 తెలంగాణ పత్రిక.

శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శనివారం నాడు శంషాబాద్ ఎం డి ఓ కార్యాలయంలో సన్మానకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం మండలాధికారి మున్ని, మండల విద్యాధికారి రాములు నాయక్, కృష్ణారెడ్డి గార్లతో కలిసి వారి చేతుల మీదుగా పదవ తరగతిలో స్కూల్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదివి జిల్లాకు తెలంగాణ రాష్ట్రానికి దేశానికి మంచి పేరును తీసుకురావాలని సూచించారు. సందర్భంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులు తమ ప్రతిపను కనపరిచిన విధానాన్ని చూసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన నర్కుడ పాఠశాల ఉపాధ్యా యులను అభినందించారు . ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి నీరటి రాజు ముదిరాజ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ మాజీ కౌన్సిలర్ వెంకటేష్ పిఎసిఎస్ చైర్మన్ దవణాకర్ గౌడ్ సర్పంచ్లు బాలు నరసింహ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, సతీష్ యాదవ్, పార్టీ నాయకులు ఆనంద్, ఇంద్ర, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి లో ఉచిత చలివేంద్రం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభం

-కీర్తిశేషులు డాక్టర్ చిప్ప నరసింహులు సిద్ధిరాములు జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు
-డాక్టర్ ఆర్ వెంకటేశ్వరరావు ఆశీస్సులతో శ్రీకారం చుట్టిన శ్రీమతి చిప్ప భారతి





వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 16 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రమైన వెల్దుర్తిలో కీర్తిశేషులు డాక్టర్ చిప్ప నర్సింలు మెడికల్ సిద్ధిరాములు జ్ఞాపకార్థం ఉచిత చల్లటి తాగునీటి చలివేంద్రం తో పటు ప్రతి శనివారం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రతి శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని స్థానిక కీర్తిశేషులు డాక్టర్ నరసింహులు వైద్యశాల ఆవరణంలో ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సివిల్ సర్జన్ డాక్టర్ ఆర్ వెంకటేశ్వర్రావు ఆశీస్సులతో శ్రీమతి చిప్ప భారతి ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజల దహార్దిని తీర్చడానికి నిరంతరం చల్లటి తాగునీటిని అందుబాటులో ఉంచామన్నారు. దీంతోపాటు ప్రతి శనివారం మధ్యాహ్నం పేద ప్రజలకు బాటసారిలకు ఉచిత అన్న ప్రసాద వితరణ అన్నదానం చేనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వెల్దుర్తి పలువురు గ్రామ పెద్దలు స్థానిక సర్పంచ్ ఆదర్శ పేద ప్రజల ఆకలి తీర్చడానికి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిప్ప కుటుంబ సభ్యులు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగపర్చుకోవాలి

-గూడూరు బ్యాంక్ మేనేజర్ అందెల రవికుమార్





గూడూరు మండల ప్రతినిధి:- మే 16 (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని అయోధ్యాపురం గ్రామ పంచాయతీలో, గ్రామ ప్రజల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో,యూనియన్ బ్యాంక్ మేనేజర్ అందెల రవికుమార్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని, అందరికీ బ్యాంక్ సేవలు అందుబాటులోకి తేవడానికే మీ గ్రామంలో బ్యాంకు మిత్ర సేవలను అందుబాటులోకి తెచ్చి, దీనికిగాను ప్రజలకు అన్ని విధాలుగా బ్యాంక్ సేవలను వినియోగించుకునే విధంగా బ్యాంకు మిత్ర ఏజెంట్ మీ గ్రామంలోని కుడికాల అరుణ మీకు సుపరిచితురాలే!, మీకు బ్యాంకు సేవలో ఏ విధమైన ఇబ్బందులు తలెత్తిన మీ సమస్యను పరిష్కరించడంలో మీ గ్రామ బ్యాంకు మిత్ర ఏజెంట్ పూర్తిగా సహాయ సహకారాలను అందిస్తారని సూచించారు. యూనియన్ బ్యాంకులో అనేక రకములైన ఋణాలను అందుబాటులోకి తెచ్చామని, అందులో ముఖ్యమైనది గ్రామీణ ప్రాంతంలోని రైతుల అందరికీ క్రాఫ్ లోన్స్ లను సకాలంలో అందిస్తున్నామని, అదేవిధంగా రుణాలు పొందిన రైతులు సంవత్సరకాలం లోపు రుణాలను చెల్లించినట్లయితే, నూటికి 25పైసల వట్టితో చెల్లించవచ్చని, సంవత్సరకాలం దాటితే మాత్రం అపరాధ రుసుముతో చెల్లించి రైతులు నష్టపోతారని దీన్ని రైతాంగం దృష్టిలో ఉంచుకొని రుణాలను బ్యాంకుకు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అంతేకా కుండా యూనియన్ బ్యాంకు లో గోల్డ్ లోన్ లు, అదేవిధంగా వెహికిల్ లోన్ లను ఏదైనా షూరిటీ చూపించి పొందవచ్చని, అదేవిధంగా విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్ లు తక్కువ వడ్డీతో యూనియన్ బ్యాంకు సేవలు అందించడంలో సుముఖంగా ఉందని తెలిపారు. యూనియన్ బ్యాంకులో రుణాలు పొందిన వారు బ్యాంకు యొక్క నియమాలను పాటించి తక్కువ వడ్డీతో మెరుగైన సేవలను పొందచ్చని వ్యాఖ్యాని ంచారు. ఈ కార్యక్రమంలో అయోధ్యాపురం గ్రామ సర్పంచ్ భూక్య సుహాసిని అభిరామ్ నాయక్, ఉప సర్పంచ్ బూరుగు సాయి కుమార్, యూనియన్ బ్యాంక్ బిజినెస్ రిలేషన్ షిప్ రీజినల్ ఆఫీస్ నుండి మేనేజర్ మనిష్ కుమార్, యూనియన్ బ్యాంక్ గూడూరు బ్రాంచ్ మేనేజర్ అందెల రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆకాష్ పాటిల్, బ్యాంక్ మిత్ర ఏజెంట్ కుడికాల అరుణ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ హయంలో కార్పొరేట్లు

## పెట్టుబడిదారులు లాభాలు అర్జిస్తున్నారు

-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య



రాజేంద్రనగర్ ప్రతినిధి మే 16 తెలంగాణ పత్రిక.

ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని కార్పొరేట్ దోపిడిదారులకు అనుకూలంగా ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం సిపిఐ జిల్లా కార్యదర్శి జాతీయ నాయకుడు పాలమాకుల జంగయ్య కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ పై మూడు రూపాయల చొప్పున ధరలు పెరిగాయని ఈ ధరల పెరుగుదల సామాన్యులపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని జంగయ్య విమర్శించారు శనివారం నాడు పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ సిపిఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు. ప్రజలను కార్యకర్తలు నిర్దేశించి ఆయన మాట్లాడారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ దోపిడి వర్గాలకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందని దాని ఫలితంగానే వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజలు తిరుగుబాటు వైపు రాకుండా మతాన్ని కులాన్ని జైశ్రీరామ్ నినాదాలతో పక్కదారి పట్టించే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన విమర్శించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ.ఎన్నికలకు ముందు ప్రజలకు చాలా హామీలు ఇచ్చారు.ఏ ఒక్క హామీ అమలు చేయలేదని పర్వతాలు మండిపడ్డారు. అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పైన చేస్తున్న యుద్ధం వల్ల పెట్రోల్ డీజిల్ వంటగ్యాస ధరలు పెరుగుతున్నాయని దీనిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి కే చందు యాదవ్.నాయకులు చంటి శ్రీనివాస్ నారాయణ రఘు మధు శ్రీను అనిత తదితరులు పాల్గొన్నారు.

# పినపాకలో 18న "ఫిట్ & యాక్టివ్ తెలంగాణ" 2కె రన్ : ఎంపీడీవో సంకీర్త్

-యువతలో ఆరోగ్యాన్ని పెంపొందించడమే లక్ష్యం.

తెలంగాణ పత్రిక,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 16



తెలంగాణ ప్రభుత్వ "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో పినపాక మండల కేంద్రంలో ఈ నెల 18న ఉదయం 6 గంటలకు భారీ 2కే రన్ మరియు ఫిజికల్ లిటరసీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో సంకీర్త్ తెలిపారు .ఫిట్ ఙ యాక్టివ్ తెలంగాణ : మారథాన్ & ఫిజికల్ లిటరసీ థీమ్‌తో జరిగే ఈ కార్యక్రమం పినపాక ఎంపీడీఓ కార్యాలయం నుండి ఎడుళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు వరకు కొనసాగుతుందన్నారు. యువతలో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, వ్యాయామం, ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించడం లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫిట్‌నెస్ కార్యక్రమాల్లో భాగంగా 2కె రన్ నిర్వహించడం జరుగుతుందని, ఈ రన్‌లో యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పినపాక మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంకీర్త్ కోరారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గొడిశాల రామనాథం

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 16.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గొడిశాల రామనాథం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను జూబ్లీహిల్స్ మంత్రి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, పార్టీ బలోపేతం, స్థానిక సమస్యలపై చర్చించినట్లు సమాచారం. అలాగే నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, పార్టీ నాయకులు ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించినట్లు తెలిసింది.

# ప్రభుత్వ ఆస్తులపై ‘సుభిషి’ పంజా

-అధికారుల అండదండలతోనే రోడ్ల ధ్వంసం?
-గడువు ముగిసినా ఆగని తవ్వకాలు
-మేడ్చల్ ఆర్అండ్‌బీ అధికారుల ‘మామూలు’ మౌనం!
-ఫిబ్రవరిలోనే ముగిసిన గడువు.. మే నెలలోనూ బరితెగింపు!
-సామాన్యుడికి చుక్కలు.. విల్లాలకు మడతలు!
-రంగంలోకి ట్రాఫిక్ పోలీసులు.. జేసీబీ పోలీస్ స్టేషన్ కి తరలింపు
-పోలీసుల దర్యాప్తు.. అధికారుల పాత్రపై నిలదీత

మేడ్చల్ తెలంగాణ పత్రిక మే 16

ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే కంచె చేను మేసిన చందంగా వ్యవహరిస్తున్నారు. మేడ్చల్ సర్కిల్ కార్యాలయం పరిధిలోని కిష్టాపూర్–పూడూర్ డివిజన్ పరిధిలో గల ‘సుభిషి ఫారెస్ట్ ఎడ్జ్’ విల్లా నిర్వాహకులు నిబంధనలను బేఖాతరు చేస్తూ రోడ్లను ధ్వంసం చేస్తున్నా, సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**-ఫిబ్రవరిలోనే ముగిసిన గడువు.. మే నెలలోనూ బరితెగింపు! :**

సదరు విల్లా ప్రాజెక్ట్ కోసం రోడ్డు కటింగ్ చేయడానికి ఆర్అండ్‌బీ శాఖ గతంలో అనుమతినిచ్చింది. అయితే, అధికారుల రికార్డుల ప్రకారం ఆ అనుమతి గడువు 2026, ఫిబ్రవరి 12 నాటికే ముగిసింది. నిబంధనల ప్రకారం గడువు ముగిసిన తర్వాత తవ్వకాలు జరపాలంటే తిరిగి కొత్తగా అనుమతి పొందాల్సి ఉంటుంది. కానీ, సుభిషి యాజమాన్యం పాత పత్రాలనే సాకుగా చూపుతూ మే నెలలో కూడా యథేచ్ఛగా ప్రధాన రహదారిని తవ్వి పోస్తోంది. అధికారుల పర్యవేక్షణ లేకుండా, గడువు ముగిసినా పనులు సాగుతున్నాయంటే దీని వెనుక భారీ ‘అంతర్గత ఒప్పందాలు’ ఉన్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**-సామాన్యుడికి చుక్కలు.. విల్లాలకు మడతలు! :**


మేడ్చల్ సర్కిల్ పరిధిలో సామాన్య ప్రజలు గుక్కెడు నీటి కోసం అలమటిస్తుంటే, మిషన్ భగీరథ అధికారులు మాత్రం విల్లాలకు అడ్డగోలుగా కొత్త కనెక్షన్లు ఇవ్వడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యుల ఇళ్లకు నల్లా కనెక్షన్ ఇవ్వడానికి సవాలక్ష నిబంధనలు చెప్పే అధికారులు, విల్లాలకు మాత్రం రెడ్ కార్పెట్ వేస్తున్నారు. విల్లా యజమానుల నుండి అందిన ముడుపుల వల్లే ఈ అక్రమ కనెక్షన్లకు అనుమతులు లభించాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి.


**-రంగంలోకి ట్రాఫిక్ పోలీసులు.. జేసీబీ పోలీస్ స్టేషన్ కి తరలింపు :**

రోడ్డుపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించి వాహనదారులు నరకయాతన పడుతుండటంతో సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగారు. అనుమతి పత్రాలను పరిశీలించగా గడువు ముగిసినట్లు తేలడంతో, తవ్వకానికి ఉపయోగించిన జేసీబీని వెంటనే స్వాధీనం చేసుకుని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**-పోలీసుల దర్యాప్తు.. అధికారుల పాత్రపై నిలదీత :**

ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం, ప్రజా రవాణాకు ఆటంకం కలిగించినందుకు గాను ట్రాఫిక్ పోలీసులు లా అండ్ ఆర్డర్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేవలం విల్లా నిర్వాహకులపైనే కాకుండా, ఈ అక్రమాలకు సహకరించిన ఆర్అండ్‌బీ మరియు మిషన్ భగీరథ అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అనుమతి గడువు ముగిసినా పనులు జరుగుతుంటే ఫీల్డ్ అధికారులు ఏం చేస్తున్నారు? ప్రజల సొమ్ముతో వేసిన రోడ్లను ప్రైవేట్ సంస్థలు ధ్వంసం చేస్తుంటే అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.





# డీజిల్, పెట్రోల్ ధరల పెంపు సామాన్యులపై పిడుగు

-నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

నంగునూరు, మే 16(తెలంగాణ పత్రిక):

పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపు సామాన్యుల పాలిట పిడుగు పాటు వంటిదని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను అడ్డగోలుగా పెంచడం సామాన్యుల నడ్డి విరిచారని మండి పడ్డారు. శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని అన్నారు. దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ పెంచడం పట్ల మండి పడ్డారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు. నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని విమర్శించారు. తప్పుడు నిర్ణయల మూలంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని...



యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించు కుంటుందని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం ‘పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం’ అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.మూడుకు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమేనన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల పీఏసీఎస్ డైరెక్టర్ గంగుల రవి, ఆరెపల్లి సురేశ్, సందేబోయిన తిరుపతి, కుసుంబ రాజేశం, పంగ రాజశేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోరు గుంతలో పడిన మనవడిని కాపాడబోయి తాత మృతి

మిర్యాలగూడ ప్రతినిధి//మే 16:(తెలంగాణ పత్రిక):–

నల్గొండ జిల్లాలో హృదయ విదరక ఘటన చోటుచేసుకుంది. ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు బోరు గుంతలో నాలుగేళ్ల బాలుడు పడిపోవడంతో మనవడిని కాపాడేందుకు శతవిధాల ప్రయత్నించిన తాత ఊపిరి వదిలాడు. ఈ ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది గ్రామ శివారులోని వ్యవసాయ పొలం వద్ద ప్రమాదవశాత్తు బోరు గుంతలు నాలుగేళ్ల బాలుడు పడిపోయాడు బాలుడికి కాపాడేందుకు తాత వెంకన్న 50 సంవత్సరాలు ఉప సర్పంచ్ ఎలాంటి ఆలోచన చేయకుండా తన మనవడి తనకు కావాలని బోర్ గొంతులోకి దిగాడు మనవడిని కాపాడబోయి తాత బోర్ గుంతలో ఇరుక్కున్నాడు భయాందోళనకు గురై కేకలు వేయడంతో స్థానికులు అప్రమత్తమై మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ కు తెలియజేయడంతో రూరల్ పోలీసు లు వెంటనే స్పందించి రిస్కు ఆపరేషన్ నిర్వహించారు. బోరు గుంతల నుంచి తాత మనవడిని బయటకు తీయగా తీవ్ర అస్వస్థకు



గురైన వెంకన్న ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. చిన్నారిని సురక్షితంగా బయటికి తీశారు. తన మనవడు



కోసం ప్రాణాలు వదిలిన తాత మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

దుబ్బాక, 16మే (తెలంగాణ పత్రిక):



దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా పిన్నోజి ప్రభాకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మనులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అదుకోవాలని కోరారు. గ్రామాలలో విశ్వ బ్రాహ్మణులకు ఉపాధి లేక వలసలు పోవడం జరుగుతుందనీ, ప్రభుత్వం ప్రతి నెల పెన్షన్ అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు సంగోజి సుదర్శన్, క్యాషియర్ సంగోజి మహేందర్, కార్యదర్శి పిన్నోజి బాలకృష్ణ పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

-సిపీఎం పార్టీ నాయకుల డిమాండ్.



దుబ్బాక, మే 16(తెలంగాణ పత్రిక):

కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్జీ ధరలను వ్యతిరేకిస్తూ శనివారం దుబ్బాక మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ 5 రాష్ట్రాల ఎన్నికలు పూర్తి అయిన వెంటనే దేశ ప్రజలను మోసం చేస్తూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పెట్రోలు, డీజిల్ మూడు రూపాయలు సిఎన్జి రెండు రూపాయలు ధరలు పెంచి దేశ ప్రజల పై మోయలేని భారం మోపిందని విమర్శించారు. సిఎన్జి ధరలు పెంచడంతో ఆటో డ్రైవర్లు, రావణా రంగ కార్మికులందరూ ఇబ్బందులకు గురవుతారని పరోక్షంగా పేద ప్రజలపై భారం పడుతదనీ విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం వలన రవాణా బారాలతో, నిత్యవసర వస్తువులు, వ్యవసాయ అవసరాల పైన తీవ్రంగా ధరలు పెరిగి మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థ పైనే పెను ప్రభావం చూపుతోందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎండి సాదిక్, ఎండి సాజిద్, కంపే ఎల్లయ్య, శ్రీనివాస్, కృష్ణహరి, మల్లేశం, రవికుమార్, స్వామి, బత్తుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుండా విద్యుత్తు లైన్

-ఆర్ అండ్ బీ అధికారులకు ఫిర్యాదు

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) మే 16



చిన్న శంకరంపేట మండలంలోని కామారం గ్రామ శివారులో నిబంధనలకు విరుద్ధంగా హై టెన్షన్ లైన్ ఏర్పాటు కోసం పనులు చేపట్టారు. ఆర్ అండ్ బి రహదారిపై 66 అడుగుల సెట్ బ్యాక్ పంచాయతీరాజ్ లోగో 40 అడుగుల సెట్ బ్యాక్ వదలకుండా రోడ్లకు ఆనుకొని హై టెన్షన్ విద్యుత్ లైన్ నిర్మాణ పనులు చేపట్టారు. నిబంధనల మేరకు ఆర్ అండ్ బీ రోడ్డుకు 66 అడుగుల సెట్ బ్యాక్ ఉంటుందని, అయినప్పటికీ ప్రవేట్ పరిశ్రమ యజమాన్యం తమ అవసరాల కోసం హెచ్చి ఏర్పాటుకు నిబంధనలు పాటించకుండా విద్యుత్ లైన్ ఏర్పాటు పనులు చేపట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మండల పరిధి కామారం గ్రామస్తులు ఎంపీడీవో దామోదర్ కు ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో దామోదర్ ఆర్ అండ్ బీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు మాజీ సర్పంచ్ పూలపల్లి యాదగిరి తెలిపారు. ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా హెచ్చి విద్యుత్ లైన్ నిర్మాణ పనులను నిలిపివేయాలని ,లేనియెడల ఆందోళన చేపడతామని ప్రజలు హెచ్చరించారు. ఈ విషయమై ఆర్ అండ్ బీ అధికారులను వివరణ కోరగా ఈ విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని నియమ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న విద్యుత్ లైన్ పనులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గూడూరు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లకు, మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**-గూడూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి**

గూడూరు మండల ప్రతినిధి:- మే 16. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, ఇటీవలి కాలంలో బంగారం ధరలు పెరగడంతో, అపరిచిత వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తూ ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని, దొంగతనాలకు పాల్పడుతున్నారు. కాబట్టి ఈ క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. బయట పడుకునే వారు తమ బంగారు ఆభరణాలను సురక్షితంగా భద్రపరచుకోవాలని, మీ గ్రామం లో ఎవరైనా అనుమానాస్పద, అపరిచిత వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ప్రతి గ్రామంలో గ్రామ రక్షక దళం (యువకులను) ఏర్పాటు చేసి, రాత్రి గస్తీ నిర్వహించాలని, గ్రామంలోని ముఖ్య ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించి, జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను డప్పు సాటింపు చేయించగలరని, గత వారం రోజుల నుండి వరంగల్ జిల్లాలో చైన్స్ స్నాచింగ్స్ రోజురోజుకి పెరుగుతున్నందున పై సూచనలు తప్పనిసరిగా పాటించవలసిందిగా, జిల్లా ఎస్పీ ఆదేశాలను జారీచేసినట్లుగా, గూడూరు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

## క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందేలా పని చేయాలి

**-ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ నిత్య జీవనంలో వ్యాయామం, వాకింగ్ భాగం చేసుకోవాల్ని**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 16, తెలంగాణ పత్రిక

జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్, సివిల్ పోలీస్, హోమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు.సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్‌లను అదనపు ఎస్పీ చంద్రయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమని సూచించారు.ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం లేదా వాకింగ్ చేయాలని,బయట ఆహారం తగ్గించి రెగ్యులర్ హెల్త్ చెకప్ చేయించుకోవాలని తెలిపారు.వీక్లీ పరేడ్ ద్వారా సిబ్బందిలో క్రమశిక్షణ,ఐక్యత పెంపొందడంతో పాటు ఫిజికల్ ఫిట్నెస్ మెరుగుపడుతుందన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందేలా పని చేసి పోలీస్ శాఖకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా తనను కలిసి తెలియజేయవచ్చని అన్నారు.ఈ పరేడ్‌లో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రవణ్ యాదవ్, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గాలంటే కేంద్ర ప్రభుత్వం వీటిపై జీఎస్టీని ఎత్తివేయాలి

**-ఆటోను త్రాడుతో లాగి నిరసన తెలిపిన సిపిఐ నాయకులు**

కోటగిరి తెలంగాణ పత్రిక మే 16.



కోటగిరి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని బస్టాండ్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ఆటోను తాడుతో లాగి నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ మండల కార్యదర్శి, ఏ.విటల్ గౌడ్ మాట్లాడుతూ..... దేశంలో ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెరగవని చెప్పిన ప్రధాని మోడీ ప్రస్తుతం క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని పెట్రోల్, డీజిల్ ధరలను సుమారు 3 రూపాయలు పెంచడం దుర్మార్గమని అన్నారు గత ప్రభుత్వంలో 300 రూపాయలు ఉన్న గ్యాస్ ధర బిజెపి హయంలో వెయ్యి రూపాయలకు పైన చేరుకోవడంతో పాటు ప్రజలకు 45 రోజులు గ్యాస్ దొరికే పరిస్థితి లేదని, కమర్షియల్ గ్యాస్ దొరకకపోవడంతో చిరు వ్యాపారులు హోటల్లు బంద్ నిర్వహిస్తున్నారన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు సబ్సిడీలు పెంచి పేదలపై ప్రత్యక్ష భారాలు మోపడం సరికాదని ధ్వజమెత్తారు. బిజెపి హయంలోనే పెట్రోల్, డీజిల్, గ్యాస్ పై జీఎస్టీ తెచ్చిందని పెట్రోల్, డీజిల్ పై జిఎస్టిని ఎత్తివేస్తేనే ధరలు తగ్గుతాయని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నల్ల.గంగాధర్, నీలి.శంకర్, కే రాజు, రాములు, హనుమాన్లు, అన్సార్, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం కోసం పోరాటం

**-బీజేపీ ఆందోళనతో ఉద్రిక్తంగా మారిన తహసీల్ చౌరస్తా.**

**-మహిళా నాయకురాలు భోగ శ్రావణిని ఈడ్చికెళ్లిన పోలీసులు.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 16

జిల్లా కేంద్రంలో శనివారం రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నెల 18న నిర్వహించనున్న ఎంపీ ధర్మపురిఅరవింద్ ధర్మదీక్షకు పోలీసులు అనుమతులు నిరాకరించడంతో బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి.ఈ నేపథ్యంలో తహసీల్ చౌరస్తా వద్ద బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి భోగ శ్రావణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. "జగిత్యాల విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్రీయ విద్యాలయం అవసరం" అంటూ బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ప్రభుత్వం కావాలనే కేంద్రీయ విద్యాలయ ఏర్పాటును అడ్డుకుంటోందని ఆరోపించారు. ఆందోళన తీవ్రరూపం దాల్చడంతో పోలీసులు భారీగా మోహరించి నిరసనకారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో భోగ శ్రావణితో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని ఈడ్చికెళ్లారు. మహిళా నాయకురాలు అని కూడా చూడకుండా పోలీసులు వ్యవహరించారంటూ బీజేపీ శ్రేణులు మండిపడ్డాయి.పోలీసులు ఈడ్చికెళ్లే సమయంలో జరిగిన తోపులాటలో డాక్టర్ భోగ శ్రావణికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం. ఆమెను అదుపులోకి తీసుకెళ్తున్న దృశ్యాలు అక్కడ ఉద్రిక్తతను మరింత పెంచాయి. తమ నాయకురాలిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం భోగ శ్రావణితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అక్కడ కూడా బీజేపీ కార్యకర్తలు ఆందోళన కొనసాగిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా భోగ శ్రావణి మాట్లాడుతూ జగిత్యాల యువతకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో మేము పోరాటం చేస్తున్నాం. ధర్మదీక్షకు అనుమతి ఇవ్వకుండా ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది. పోలీసులు బలప్రయోగంతో ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నారు. అయినా మా పోరాటం ఆగదు అని హెచ్చరించారు. జగిత్యాలలో చోటుచేసుకున్న ఈ ఘటనతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.






## వడ్డెర సమాజం కోసం అహర్నిశలు కృషి చేస్తా: గుంజ రేణుక నారాయణ

**-వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక నారాయణకు ఘన సత్కారం**

**-సంఘ అభివృద్ధికి అందరం ఐక్యంగా పనిచేయాలి వల్లెపు శివకుమార్**

తెలంగాణ పత్రిక, హైదరాబాద్, మే 16





తెలంగాణ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన గుంజ రేణుక నారాయణను జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బోదాస్ రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, మహిళా ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూల బొకేలు, శాలువాలతో గుంజ రేణుక నారాయణను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గుంజ రేణుక నారాయణ మాట్లాడుతూ వడ్డెర సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. వడ్డెర యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం, రుణాలు, సబ్సిడీలు అందేలా కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా వెనుకబడిన వడ్డెర కుటుంబాలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. వడ్డెర సమాజం ఆర్థికంగా, సామాజికంగా బలపడే విధంగా కార్పొరేషన్ ద్వారా అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్ మాట్లాడుతూ వడ్డెర సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. సమాజ అభివృద్ధి కోసం కేవలం పదవులు సరిపోవని, సేవాభావంతో పని చేసినప్పుడే వడ్డెర జాతికి నిజమైన గౌరవం దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర కుటుంబాలు ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు సంఘం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. అత్తాపూర్‌లో ఉన్న జాతీయ వడ్డెర సంఘం కార్యాలయాన్ని మరింత అభివృద్ధి చేసి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర ప్రజలకు సేవలు అందించే కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. యువత సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని సమాజ భవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి వడ్డెర కుటుంబానికి చేరేలా సంఘ నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. వడ్డెర సమాజం రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో మరింత ముందుకు రావాలంటే ఐక్యత ఎంతో అవసరమని, సంఘం కోసం పనిచేసే ప్రతి నాయకుడికి సంఘం అండగా ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో వడ్డెర సంఘానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చే విధంగా రాష్ట్ర స్థాయిలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, జాతీయ గౌరవ అధ్యక్షుడు లోకనాథం, జాతీయ వడ్డెర సంఘం యువజన నాయకులు వేముల భరత్, మల్లేకృష్ణ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల భవాని, శివమ్మ, నారాయణ, సోమన్న, రాష్ట్ర కార్యదర్శి జెరుపటి రాజు, కృష్ణ, బొంత శ్రీను, పల్లపు నర్సింగ్ రావు, గుంజ రమేష్ యువజన నాయకులు, కార్యకర్తలు, వడ్డెర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి 2025-26 సీజన్‌లో మక్కజొన్న కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**-కామారెడ్డిజిల్లా కలెక్టర్**

కామారెడ్డి, మే 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



యాసంగి 2025-26 సీజన్‌లో కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న మక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం శనివారం తన ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా సహకార అధికారి , జిల్లా మార్కెటింగ్ అధికారి డిఎండి, డి.ఎం. మార్క్ ఫెడ్, వేర్‌హౌస్ మేనేజర్లు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తీసుకువస్తున్న మక్కజొన్నను వేగవంతంగా కొనుగోలు చేసి, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జిల్లా సహకార అధికారికి మండలాల వారీగా కొనుగోలు చేయాల్సిన మక్కజొన్న నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా సొసైటీ స్థాయిలో హమాలీల సంఖ్యను పెంచి, కొనుగోలు చేసిన మక్కజొన్న నిల్వలను ప్రతిరోజూ గిడ్డంగులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ రీజినల్ మేనేజర్‌కు ఇప్పటికే గుర్తించిన గోడౌన్లను వెంటనే స్వాధీనం చేసుకుని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అలాగే అన్‌లోడింగ్ పాయింట్ల వద్ద హమాలీల సంఖ్యను పెంచి, ప్రతిరోజూ వాహనాలను పూర్తిస్థాయిలో అన్‌లోడ్ అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో అదనపు నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లను గుర్తించి స్టోరేజ్ స్పేస్‌ను అందు బాటులోకి తీసుకురావాలని కూడా సూచించారు. లారీ రవాణా కాంట్రాక్టర్‌కు అవసరమైన లారీల సంఖ్యను పెంచి, మక్కజొన్న రవాణా ప్రక్రియ ఎటువంటి ఆలస్యం లేకుండా నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు జిల్లాలో అదనపు నిల్వ సామర్థ్యం గల గోడౌన్లను గుర్తించి వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే డి.ఎం. మార్క్ ఫెడ్ అదనపు కలెక్టర్‌కు జిల్లాలో మక్కజొన్న కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి







**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**-ప్రతి ఇంటికి బీఎల్వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 16, తెలంగాణ పత్రిక

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను సమన్వయం చేసుకుని మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రానికి సంబంధించిన ఎస్ఐఆర్ షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుండి 24 వరకు సన్నాహక చర్యలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కాలంలో బీఎల్వోలు, ఎన్నికల సిబ్బందికి ఎస్ఐఆర్‌పై పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి బీఎల్వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధివిధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 24 నుంచి జూలై 25 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హ ఓటరిని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా, వారి పేరు, మొబైల్ నంబర్, పోలింగ్ కేంద్రం వివరాల గురించి చర్యలు తీసుకోవాలని, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ, సమావేశాల మినిట్స్‌ను భద్రపరచాలని సూచించారు. అలాగే ఐటీ బృందానికి ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని, బీఎల్ఓలు మొబైల్ యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాజేందర్ రెడ్డి, కే ఎస్ బీ కుమారి, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్, జయంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, రెహమాన్ పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాల్లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, కల్చరల్ డే ఘనంగా నిర్వహణ






సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 16, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు మే 11 నుంచి 17 వరకు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆరవ రోజు అయిన మే 16, 2026న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, కల్చరల్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వరూప రెడ్డి, నాగేంద్ర చారి హాజరయ్యారు. కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు, పుస్తకాలు అందజేశారు. డాక్టర్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక కళలో ప్రావీణ్యం సాధించగల సామర్థ్యం కలిగి ఉంటారని, తమలోని ప్రతిభను గుర్తించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొంది స్తాయని పేర్కొన్నారు. డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ చిత్రకళ ఒక భావాన్ని వ్యక్తపరిచే శక్తివంతమైన సాధనమని, విద్యార్థులు ప్రదర్శించిన చిత్రాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని అభినందించారు. ఏఎంసి చైర్‌పర్సన్ స్వరూప రెడ్డి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుం డాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో భయపడకుండా ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఉన్నత స్థానాన్ని సాధించాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఏకపాత్రా భినయం, జానపద నృత్యం, శాస్త్రీయ నృత్యం ఎంతో ఆకట్టుకున్నాయని, ఇదే విధంగా తమ కళలను మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు.

# కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయాలి: అదనపు కలెక్టర్ గడ్డం నగేష్





**-ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల తనిఖీ**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 16, తెలంగాణ పత్రిక

కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్ లోడ్ చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన బస్తాలను వాహనాల ద్వారా మిల్లులకు, గోదాంలకు తరలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శనివారం ముస్తాబాద్ మండలం అవునూర్, గూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, బందనకల్ లోని రత్నవి రైస్ మిల్, నామాపూర్ లోని శ్రీ ధనలక్ష్మి రైస్ మిల్, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు, గోదాంలకు తరలించిన ధాన్యం హమాలీల సంఖ్యను పెంచుకుని అన్ లోడింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. వాహనాలు వేగంగా అన్ లోడ్ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అవసరం మేరకు వాహనాలు సమకూర్చాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. తనిఖీలో తహసీల్దార్ ఫారూఖ్, రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.

# శని జయంతి సందర్భంగా పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 16, తెలంగాణ పత్రిక

శని జయంతి మరియు జ్యేష్ఠ అమావాస్య సందర్భంగా ఈరోజు పేద ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూనె ప్యాకెట్లు, బెడ్లు (బియ్యం/అవసర వస్తువులు అయితే మీరు మార్చుకోవచ్చు), సల్ల ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. భక్తి భావంతో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం స్థానికంగా విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆవుల లక్ష్మారెడ్డి, కొనుకటి తిరుపతి, చిన్న రాములు, అనుముల రాజు, బాలయ్య తదితరులు పాల్గొని పేదలకు సహాయం అందించారు. శని దేవుని ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పాపన్నపేట, ప్రతినిధి మే 16: (తెలంగాణ పత్రిక)





జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండల పరిధిలోని పోడ్చన్ పల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు గ్రామానికి చెందిన వడ్ల సత్య నారాయణ(55) గత కొన్ని రోజులుగా ఫిట్స్, బ్యాక్ పెయిన్ తో బాధపడుతూ ఇంటి వద్దే ఉంటున్నాడు. దపని చేయు టకు శరీరం సహకరించడం లేదని తరచూ ఇంట్లో బాధపడు తుండే వాడు. ప్రతి రోజు లాగే శనివారం మధ్యాహ్నం సమ యంలో భోజనం చేసి గదిలోకి వెళ్లాడు. జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాసేపటికి గమనించిన కుటుం బీకులు కొన ఊపిరితో ఉన్న అతన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. మృతుడి భార్య నీరజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# నకిలీ సర్టిఫికెట్, అక్రమ కల్లు లైసెన్స్ ఆరోపణల పై ఇరువురికి నోటీసులు




కామారెడ్డి, మే 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నకిలీ సర్టిఫికెట్ సమర్పించి అక్రమంగా టీఎఫ్టీ లైసెన్స్ పొందారనే ఫిర్యాదుపై విచారణ జరిపేందుకు కామారెడ్డిజిల్లా ఎక్సైజ్ శాఖ సిద్ధమైంది. హైకోర్టు ఆదేశాల మేరకు ఇద్దరు వ్యక్తులకు నోటీసులు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టులో దాఖలైన కేసులో ఏప్రిల్లో వెలువడిన మధ్యంతర ఉత్తర్వుల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి హన్మంత్ రావు తెలిపారు. ఈ మేరకు తాడ్వాయి మండలం కరడ్పల్లి గ్రామానికి చెందిన కె. స్వామిగౌడ్, ఎస్. సంపత్ కుమార్‌లకు నోటీసులు అందజేశారు. వీరిద్దరూ ఈనెల 18వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కామారెడ్డి కలెక్టరేట్లోని జిల్లా ఎక్సైజ్ అధికారి ఛాంబర్‌లో జరిగే విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. తమ వాదనకు మద్దతుగా ఉన్న అన్ని సహాయక పత్రాలను విచారణ సమయంలో సమర్పించాలని అధికారులు సూచించారు.

## ఓదెలలో అగ్నికి ఆవుతైన మక్కా పెరడి

ఓదెల /తెలంగాణ పత్రిక (మే 16)



అగ్నికి ఆవుతైన మక్కా పేరడీ దాదాపు 1.80 నష్టం ప్రభుత్వం ఆదుకోవాలని వినతి స్థానిక వివరాల్లోకి వెళ్తే ఓదెల మండల కేంద్రానికి చెందిన మార్క ఓదెలు మార్క చందు లకు చెందిన మక్క పేరడీ మొత్తం కంకి పొట్టు తీసి పెరట్లోనే ఉండడంతో అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిగా కంకి కాలిపోయింది ఆరుగాలం కష్టపడి పండించిన పంట కండ్ల ముందే కాలిపోతుంటే దిక్కుతోచని పరిస్థితిలో రైతు కన్నీరు పెట్టుకున్నాడు దాదాపు 1.80 నష్టం వాటిలింద ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.

## సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత

-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి ,మే 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో సామల సుష్మ కు బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయ పల్లి గ్రామానికి చెందిన అధికం నిఖిల్ గౌడ్ సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ వేసవి కాలం కావడం వలన రక్తనిధి కేంద్రాలలో రక్తం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యువత రక్తదానానికి ముందుకు రావాలని, రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని స్వచ్ఛందంగా ముందుకు వచ్చే రక్తదాతల తోనే ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు. రక్తదాత నిఖిల్ గౌడ్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్ అధ్యక్షుడు జమీల్ హైమద్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,పర్ష వెంకటరమణ, సలహాదారులు జలిగామ శ్రీకాంత్, అంకం బాలకిషన్ లు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

-రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

తెలంగాణ పత్రిక సిరిసిల్ల ప్రతినిధి మే 16,



కాముని వనిత నలినీకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గిం చాలని డిమాండ్ చేశారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు ధరలను నియంత్రించిన కేంద్ర ప్రభుత్వం, ఎన్నికలు ముగిసిన వెంటనే సామాన్య ప్రజలపై భారాన్ని మోపిందని ఆమె విమర్శించారు. ఇటీవల హైదరాబాద్ పర్యటనలో ప్రజలు పెట్రోల్, డీజిల్, గ్యాస్ తక్కువగా వాడాలని, ఒక సంవత్సరం పాటు బంగారం కొనవద్దని చెప్పడం బాధ్యతారాహిత్య వ్యాఖ్యలని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, ఇంధన ధరల పెంపు వల్ల మధ్యతరగతి, పేద ప్రజల జీవనం మరింత కష్టమైందన్నారు. సామాన్య ప్రజల నడ్డి విరిచే విధంగా పాలన సాగిస్తోందని ఆరోపించారు. వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని మహిళా కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

## షబ్బీర్ అలీ నీ కలిసిన కర్ణాటక రాష్ట్ర మంత్రి రహీం ఖాన్

కామారెడ్డి ,మే 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కర్ణాటక రాష్ట్ర మున్సిపాల్ అడ్మినిస్ట్రేషన్ , హాజ్ శాఖ మంత్రి శ్రీ రహీమ్ ఖాన్ పవిత హాజ్ కు వెళ్తున్న సందర్భంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని హైదరాబాదులోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## అర్చక పోస్టుల భర్తీలో అవకతవకలు

-సీనియర్ ఉప ప్రధానార్చకుడి పైరవీలపై ఆరోపణలు.
-వంశపారంపర్య అర్చకులకే ఉద్యోగాలు ఇవ్వాలని ఒత్తిడి.
-ఎంపిక ప్రక్రియపై అభ్యర్థుల్లో అనుమానాలు.

మే16,జగిత్యాల జిల్లా,(తెలంగాణ పత్రిక)


తెలంగాణలోనే జగిత్యాల జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కొండగట్టులో అర్చక ఉద్యోగాల భర్తీ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. దేవాదాయ శాఖ విడుదల చేసిన అర్చక పోస్టుల నోటిఫికేషన్ నేపథ్యంలో నియామక ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొండగట్టు దేవాలయంలో నాలుగు అర్చక పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కాగా, మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. అయితే వంశపారంపర్యంగా అర్చక వృత్తిలో ఉన్న వారికి మాత్రమే ఉద్యోగాలు ఇవ్వాలని ఒక ఉప ప్రధానార్చకుడు తీవ్రంగా పైరవీలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో తన కుమారుడితో పాటు మరో ప్రధాన అర్చకుని కుమారుడు, ఇంకొక ఉప ప్రధానార్చకుని కుమారుడికి ఉద్యోగాలు వచ్చేలా లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రభావం చూపిస్తున్నారని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఇతర అర్హత కలిగిన అభ్యర్థులను పక్కన పెట్టి కొంతమందికే అవకాశాలు కల్పించే ప్రయత్నం జరుగుతోందని అంటున్నారు. ఇటీవల నిర్వహించిన కొండగట్టు జయంతి ఉత్సవాల్లో కూడా అదే ఉప ప్రధానార్చకుడు ప్రత్యేకంగా వ్యవహరించినట్లు చర్చ జరుగుతోంది. ప్రధాన అర్చకులు, ఇతర ఉప ప్రధానార్చకులు లేకుండానే తానే ముందుండి మంత్రులు, కేంద్ర మంత్రి, ఎమ్మెల్యేలకు స్వాగతం పలికారని భక్తులు చెబుతున్నారు. దీంతో ఇప్పటికే ఉద్యోగాల ఎంపిక ముందే ఖరారైందన్న అనుమానాలు అభ్యర్థుల్లో వ్యక్తమవుతున్నాయి. పైరవీలు చేసిన వారికి మాత్రమే పోస్టులు వస్తాయనే ప్రచారం దేవాలయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇలాంటి ఆరోపణల నేపథ్యంలో దేవాదాయ శాఖ పారదర్శకంగా విచారణ జరిపి, అర్హత మరియు నిబంధనల ఆధారంగానే నియామకాలు చేపట్టాలని అభ్యర్థులు,భక్తులు కోరుతున్నారు.




## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కామారెడ్డి, మే 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ఆరుగురికి రూ.2,14,500 ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి షబ్బీర్ అలీ సహకారంతో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్థానిక మండల నాయకులు శనివారం చెక్కుల పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం ఆరుగురు లబ్ధిదారులకు రూ.2,14,500 విలువైన చెక్కులను స్థానిక ప్రజా ప్రతినిధులు అందజేశారు. దోమకొండ గ్రామానికి చెందిన ఐదుగురికి, గొట్టుముక్కుల గ్రామానికి చెందిన ఒకరికి చెక్కులు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్ తెలిపారు. లబ్ధిదారులలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నల్లపు రమేష్‌కు రూ.60,000, లింగ సక్కుబాయికి రూ.60,000, దూకుడు బాలరాజుకు రూ.32,000, నాగయ్యకు రూ.19,000, శ్రీధర్ బండారికి రూ.23,500, మల్లారెడ్డికి రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని పేర్కొన్నారు. షబ్బీర్ అలీ సహకారంతో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఐరనీ నరసయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, శంకర్ రెడ్డి, అబ్రబోయిన రాజు, నయీమ్, నేతల మల్లేశం, పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, షమ్మీ, మరి శేఖర్, నర్సింలు,రవి, మహమ్మద్, నిమ్మ బాలరాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహణ






సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 16, తెలంగాణ పత్రిక

తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడుతూ, "ఐక్యమవ్వండి, చర్యలు తీసుకోండి, డెంగ్యూ వ్యాధిని నివారించండి" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. డెంగ్యూ నివారణకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని తెలిపారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా నీటి తొట్టిలు, కుండలు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కూలర్లు వంటి ప్రదేశాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. డెంగ్యూ వ్యాప్తి చేసే దోమలు శుభ్రమైన నిల్వ నీటిలో పెరుగుతాయని, ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో చీకటి ప్రదేశాల్లో ఎక్కువగా ఉంటాయని చెప్పారు. దోమల నివారణ కోసం ఇంటి తలుపులు, కిటికీలకు జాలీలు అమర్చడం, మస్కిటో నెట్‌లు, మస్కిటో ఆయిల్ వాడడం, శరీరాన్ని కప్పే దుస్తులు ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ లక్షణాలుగా అధిక జ్వరం, తలనొప్పి, కంటి వెనుక నొప్పి, చర్మంపై ఎర్రటి దద్దుర్లు, కండరాల నొప్పి, వాంతులు ఉంటాయని తెలిపారు. తీవ్ర స్థితిలో ముక్కు, పళ్ల దవడల నుంచి రక్తస్రావం, తీవ్రమైన కడుపునొప్పి, శ్వాస తీసుకోవడం లోఇబ్బంది కలగవచ్చని హెచ్చరించారు. లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదిం చాలని, ఎక్కువ ద్రవాలు, ఓఆర్ఎస్, పండ్ల రసాలు తీసుకోవాలని, పారాసెటమాల్ మాత్రలు మాత్రమే వాడాలని సూచించారు. తదనంతరం గ్రామంలో డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ రాజం, రమేష్, మీర్జా, డాక్టర్ అనిత, డాక్టర్ సంపత్, డాక్టర్ స్నేహ, రాజ్‌కుమార్, మోహన్, రాజు, కృష్ణమూర్తి, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## 18 నుండి 23 వరకు జిల్లావ్యాప్తంగా క్రీడా పోటీలు

కామారెడ్డి ,మే 16 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో క్రీడలపై ఆసక్తి, నాయకత్వ లక్ష్యాల పెంపు, సామాజిక బాధ్యత, ఉద్యోగ అవకాశాల కల్పన కోసం 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 18 నుంచి 23 వరకు 'యూత్ అండ్ స్పోర్ట్స్ థీమ్' కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలతో జిల్లా యువజన , క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. మండల, జిల్లా స్థాయిలో నిర్వహించే ఆరు రోజుల ప్రణాళికలో యువత, ఎన్.జి.ఓ., యూత్ కబ్ల్, యువజన సంఘాలు, క్రీడా సంఘాలు, క్రీడా అభిమానులు, క్రీడాకారులు అత్యధికంగా ఈ కార్యక్రమములో పాల్గోనవలసిందిగా గౌరవ జిల్లా కలెక్టర్ గారు తెలియజేయడమైనది. 1. మొదటి రోజు (18న) జిల్లా స్థాయి మరియు మండల స్థాయిల్లో "ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ" పేరుతో మారదాన్ 2కే మరియు 5కే రన్ చేపట్టనున్నారు. 2కె రన్ బాయ్స్ హైస్కూల్ నుండి ఇందిరా గాంధీ స్టేడియం, కామారెడ్డి వరకు నిర్వహించబడును) .

2.రెండో రోజు (19న) జిల్లా స్థాయిల్లో కెరీర్, నైపుణ్యాభివృద్ధిపై కార్యక్రమాలు ఉంటాయి. (సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించడం జరుగుతుంది.)

3.మూడో రోజు (20న) జిల్లాస్థాయిలో యువతకు నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పిస్తారు. (సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించడం జరుగుతుంది.)

4. నాలుగో రోజు (21న) జిల్లా స్థాయిలో 'స్పోర్ట్స్ దే' ఉంటుంది. (ఇందిరాగాంధీ స్టేడియం కామారెడ్డి లో 'స్పోర్ట్స్ దే' నిర్వహించడం జరుగుతుంది).




5.ఐదో రోజు (25) మండల, మరియు జిల్లా స్థాయిల్లో స్వచ్ఛ తెలంగాణ కోసం యువతను సంసిద్ధం చేస్తారు. శ్రమదానం ద్వారా స్వచ్ఛ కార్య క్రమాలను నిర్వహిస్తారు.(కామారెడ్డి జిల్లలో ఇందిరాగాంధీ స్టేడియం, ప్రోఫెసర్ జయ శంకర్ సర్ స్టేడియం బన్స్ వాడ స్వచ్ఛ కార్య క్రమాలను నిర్వహించడం జరుగును.)

6.ఆరో రోజు (23న) జిల్లాస్థాయిలో ఉద్యోగ సాధన కార్యక్రమాలు చేపడతారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143